

# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 03, జులై 2025 | 16 పేజీలు



2వ పేజీలో..

## రాష్ట్రంలో రూ. 12 వేల కోట్లతో డబుల్ రోడ్ల నిర్మాణం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, ప్రభాతవార్త, జులై 2 :** రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు రూ. 12000 కోట్ల రూపాయలతో హ్యామ్




# ఉమ్మడి నల్లగొండ జిల్లాను అగ్రస్థానంలో నిలుపుతాం

2 లో..

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారం ఉండాలి
- ఈనెల 14న తిరుమలగిరి లో నూతన రేషన్ కార్డుల పంపిణీ
- ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- మరిన్ని నిధులు తెచ్చి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తాం
- ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 2 :** నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో మంత్రులు





# ముహూర్తం ఎప్పుడో?

- ఆశా వాహులకు తప్పని ఎదురు చూపులు
- ఏడేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఎన్నికలు
- ఆచేతనంగా సహకార సంఘాలు
- మరో 17 రోజుల్లో ముగియనున్న పర్సన్ ఇంచార్జీల కాల వ్యవధి

**ప్రభాతవార్త - భువనగిరి**

చేనేత సహకార సంఘాలకు గత ఏడేళ్లుగా ఆరు మాసాలకు ఒక్కసారి పొడిగిస్తూ ఎన్నికల నిర్వాహణకు పాలకులు చేతులు ఎత్తేస్తున్నారు. వాస్తవంగా ఫిబ్రవరి 2013లో ఎన్నికలు జరిగాయి. 2018లో పాలకవర్గం గడువు ముగిసినా ఎన్నికలను నిర్వహించడానికి నాటి ప్రభుత్వం మొగ్గు చూపడం లేదు. అప్పటి నుంచి నేటి వరకు 13 దఫాలుగా చేనేత సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జీగా పదవీ కాలాన్ని పొడిగిస్తూ వస్తున్నారే తప్పా ఎన్నికల నిర్వాహణ వైపు పాలకులు దృష్టి సారించకపోతుండటంతో ఆచేతనంగా చేనేత సంఘాలు తయారు అవుతున్నాయి. ఫలితంగా చేనేత సహకార సంఘాల కార్మికులకు చేతినిండా పనులు కల్పించలేకుండా

2 లో..

# విద్యుత్ ప్రమాదాల నివారణకు.. చర్యలు

2 లో..

- ఫెన్సింగ్‌కు నోచని ట్రాన్సార్మర్లు
- సిమెంటు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- వానాకాలం జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు
- ముగిసిన విద్యుత్ భద్రతా వారోత్సవాలు

### ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**

విద్యుత్ ప్రమాదాల విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వినియోగంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం అప్రమత్తంగా ఉన్న ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుంది.

ప్రతి రోజు ఎక్కడో ఒకచోట విద్యుత్తు ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. నివారణ విషయంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు

# నల్లగొండను అగ్రస్థానంలో నిలుపుతాం

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్దామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. అధికారులు ఆయా పథకాలకు లబ్దిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని రూ. 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ మల్లేపల్లి దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కింద కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ,ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రాచ కాలవ కింద గుర్రపు డెక్కల తో నిండి పోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్ట్ ల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బస్వాపూర్ పునరావాస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, దొంకతండ, బోయ గూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి కోరారు. రాచ కాలువకు ఇన్చార్జి ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని, రుద్రమదేవి చెరువు 800 మీటర్లు తీస్తే చెరువు నిండుతుందని అందువల్ల వీటిపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరిన మేరకు మంత్రి వెంటనే ఈ విషయంపై చర్య తీసుకుంటామని తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పెండ్లిపాకల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెముల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, ఐటిపాముల భూసేకరణ పూర్తి చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు పరిధిలోని శివన్న గూడెం ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రెండో విడత ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్న వారికి సడలింపు ఇవ్వాలని ,సంస్థాన్ నారాయణపూర్ లో ఇసుక కొరత ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల, విద్య, వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, భూ భారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

అందజేస్తున్నారు. అయినప్పటికీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వానాకాలంలో ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వ్యవసాయ దారులు బోర్లు, బావుల వద్ద విద్యుత్ మోటార్లను ఆన్ చేసేటప్పుడు, ఆఫ్ చేసే ముందు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలం వ్యవసాయ భూములలో విద్యుత్తు నియం త్రికలు పూజలు మార్చేటప్పుడు, ఏబి స్విచ్ లు ఆఫ్‌చేయటము విద్యుత్ తీగలను సరి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద విద్యుత్తు మోటార్లు, స్టార్టర్లు ఆన్, ఆఫ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వర్షాలకు తడవకుండా చూసుకోవాలి. లేనిపక్షంలో విద్యుత్ ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ప్రాణాల మీదికి రాకుండా చూసుకోవాలి. పశువులు, మేకలు, గొర్రెలు ట్రాన్స్ఫార్మర్ల వద్ద మేత మేసేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి. చాలాచోట్ల విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ ఫెన్సింగ్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల రహదారుల పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే ఫెన్సింగ్ సంబంధించి మెటీరియల్ ప్రభుత్వము సరఫరా చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం వేసవికాలంలో మేతమేసేందుకు వ్యవ సాయ భూముల్లోకి వెళ్లిన పశువులు, మేకలు, గొర్రెలు పలుచోట్ల ప్రమాదాల బారిన పడుతున్నాయి. దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 728 గ్రామాలు ఉన్నా యి. ఎక్కువ చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఫెన్సింగ్ లేకుండానే దర్శనమిస్తున్నాయి. అధికారులు కూడా ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రజలను చైతన్యపరిచేందుకుగాను విద్యుత్ ప్రమాదాల నివారణకు గాను గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. జూన్ 26 నుంచి జూలై రెండు వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యుత్ విషయంలో ఎలా మెలగాలో తెలియజేశారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండేలా సూచనలు ఇచ్చారు. నల్ల గొండ జిల్లాలో 7,26,404 మంది విద్యుత్ వినియో గదారులు, సూర్యాపేట జిల్లాలో 5,30,087 మంది వినియోగదారులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,28 ,061 విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో వారందరికీ గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు సదస్సులు నిర్వహించి ప్రమాదాల నివారణకై సూచనలు సలహాలు ఇచ్చారు. గృహాలలో విద్యుత్ వినియోగంలో పాటించాల్సి న విధానాలను తెలి యజేశారు. చాలా చోట్ల కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొ న్నారు. గృహాల్లో మొబైల్ ఫోన్స్ కు ఛార్జింగ్ పెట్టేట ప్పుడు కూలర్లు, ఫ్రిజ్లు ఆన్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. ఇనుప స్తంభాలను ముట్టుకోకూడదు. విద్యుత్ శాఖ అధికారులు చాలా చోట్ల సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజలు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు గృహాల్లోని టీవీలు, ఫ్రిజ్లు స్విచ్ బంద్ చేసుకోవాలి. అవసరమైతే ప్లగ్స్ కూడా తీసివేయాలి. విద్యుత్ తీగల కు తగులు తున్న చెట్లను కూడా తాకకూడదు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అధికారులు విద్యుత్ భద్రత వారోత్స వాల్లో ఎన్నో సూచనలు సలహాలు ప్రజలకు ఇచ్చారు. ప్రతి సంవత్సరం విద్యుత్ వినియోగం వ్యవ సాయ, పారిశ్రామిక, గృహ సంబంధమైన విద్యుత్ కనె క్షన్ల సంఖ్య అధికమైంది. విద్యుత్ కనెక్షన్ల పెరుగుదలకు అనుగుణంగా తరచుగా ప్రమాదాలు కూడా చోటు విద్యుత్తు లేని గృహము లేదు. గృహజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత 200 యూనిట్లు లోపు విద్యుత్తు వాడుకున్న వారికి జీరో బిల్స్ వస్తున్నాయి. దీంతో విద్యుత్ కనెక్షన్ల సంఖ్య కూడా పెరుగుతుంది. భూ ములు సాగు చేసేందుకు గాను నీటి వనరులు లేకపో వడంతో ఎక్కువ శాతం మంది రైతులు బోర్లు, బావులు నిర్మిస్తున్నారు. దీంతో కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొని బోర్లు బావులకు ఏర్పాటు చేసుకొని నీటిని ఈ క్రమంలో విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగింది. వర్షాకాలంలో విద్యుత్ వినియోగ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండక తప్పదు.

# రాష్ట్రంలో రూ. 12 వేల కోట్లతో డబుల్ రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్ల నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40!!, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి రూ. 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని , మొదటి దశలో రూ. 5190 కోట్లతో, రెండవ దశలో రూ.7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా రూ. 15 వేల కోట్లతో, మొత్తం రూ. 29 వేల కోట్లతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈల నియామకానికి టీజీపీఎస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా రూ. 12000 కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు .ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ శాఖ ల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య , ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమం తో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అండ్ బి ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈలు, డిఈలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరులు ఉన్నారు.

# ముహూర్తం ఎప్పుడో..!?

(మొదటి పేజీ తరువాయి..)

పోతుంది. వాస్తవంగా సమీష్టి పాలకవర్గం బాధ్యతలు లేకపోతుండటంతో కార్మికుల సమస్యలు ముందు నొయ్యి.. వెనక్కు గొయ్యి అన్న చందంగా తయారైంది. జనవరి 21, 2025న పర్సన్ ఇంచార్జీ గడువు ముగియడంతో మరో ఆరు మాసాల పాటు పర్సన్ ఇంచార్జీల గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వారి పదవీ కాలం ఈ నెల 20 వరకు సమయం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేనేత సహకార సంఘాలు, పవర్ లూమ్స్ కలిపి మొత్తం 84 ఉన్నాయి. అందులో యాదాద్రి జిల్లాలో 43 సంఘాలు, నల్లగొండ జిల్లాలో 25 సహకార సంఘాలు, ఐదు పవర్ లూమ్స్ ఉండగా, సూర్యాపేట జిల్లాలో 3 సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో 2500 చేనేత మగ్గాలు, యాదాద్రి జిల్లాలో 6771 మగ్గాలు, సూర్యాపేట జిల్లాలో 150 చేనేత మగ్గాల చొప్పున కొనసాగుతున్నాయిన అధికారుల గణాంకాలు వల్లెడిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారుగా 12400 మర మగ్గాలు కొనసాగుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా చేనేత సహకార సంఘాలకు నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ఆర్థికంగా పరిపుష్టి కల్పిస్తారని ఎదురు చూస్తున్న ఆశలు ఆడియాశలుగానే మిగిలిపోయతున్నాయి. ఏడేళ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించకుండా గత 13 దఫాలుగా పర్సన్ ఇంచార్జ్ గా పదవీ బాధ్యతలను పొడిగింపు చేస్తూ వస్తున్నారే తప్పా ఎన్నికల నిర్వాహణ వైపు అడుగులు వేయలేకపోతుండటంతో సమస్యల సుడిగుండంలో సహకార సంఘాలు కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులు దాపురించాయి. ఫిబ్రవరి 2, 2013న ఎన్నికైన పాలకవర్గాల సభ్యుల పదవీ కాలం ఫిబ్రవరి 10, 2018న ముగిసింది. చేనేత కార్మికులకు చేతినిండా పని లభించాలంటే నూతన పాలకవర్గం ఎన్నికలకు ప్రభుత్వం మొగ్గ చూపాలని పలువురు చేనేత కార్మిక సంఘం నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో ఆర్‌వోబి బ్రిడ్జి అక్రమణల షాపుల తొలగింపు

## బీనామి పేర్ల మీద అడ్డాలు వేసి అద్దెలు వసూలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం.. సర్వత్ర హర్షం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కోటి విద్యలు కూటికోసమే అని ఓ మహాకవి ఏనాడు చెప్పాడు. నిరుద్యోగులుగా ఉన్న అనేక మంది ఎదో ఒక చిరువ్యాపారం పెట్టుకుని అంతంత మాత్రంగా సంపాదించుకుని కుటుంబాలను సాదుకుంటూ ఉంటారు. ఇక్కడ





అలాంటిదేమి లేదు. వైట్ కాలర్ ముసుగులో ప్రభుత్వ ఆస్తుల అక్రమణ, అవకాశం ఉంటే అమ్ముకోవడం, లేదంటే కిరాయిలకు ఇచ్చి, ఆ చిరువ్యాపారుల పొట్ట కొట్టి వేలాది రూపాయలు గత 10ఏళ్లుగా వసూలు చేస్తున్నారు. దీనికి మున్సిపాలిటీలోని ఒక ఉద్యోగి అక్రమణదారులకు అండగా ఉండడం, ఆయన అందినంత వసూలు చేసుకోవడంతో వసూళ్ల పర్వం శృతిమించి, రాగాన పడింది. దీంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఇంత కాలంగా ఉపాధి ముసుగులో బీనామీ పేర్ల మీద అడ్డాలకు అద్దెలు వసూలు చేస్తున్న సంఘటనపై బుధవారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి మున్సిపల్ సిబ్బందిని వెంట పెట్టుకుని, అడ్డాల లీస్టు చేతపట్టుకుని, అక్రమించిన అడ్డాలను అక్కడిక్కడే ప్రజల సమక్షంలో నిజానిర్ధారణ చేస్తూ, వెంటవెంటనే కూకటి వేర్లతో షాపులను తొలగించడంతో అక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. మున్సిపల్ కమీషనర్ చేస్తున్న పనికి పట్టణంలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఆర్‌వోబి బ్రిడ్జి కింద ఇరువైపుల పాదాచారులు, వాహనాలు నడవడానికి ఇరుకు సందులుగా మారడం వల్ల ఇప్పటికే వందలాది ప్రమాదాలు జరిగాయని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్దంగా బ్రిడ్జి కింద షాపులు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు నిత్యం తీవ్ర అంతరాయం ఏర్పాటుతుంది. పట్టణంలోని కొంత మంది వైట్ కాలర్ పెద్దమనుషులు అడ్డాలను అక్రమించుకుని, చుట్టు నాలుగు రేకులు కొట్టి దానిని ఒక షాపుగా తీర్చిదిద్ది ఇతరులకు నెలవారి కిరాయి వసూలు చేస్తున్న సంఘటనలు ఈ పట్టణంలో కొకొల్లాలు. మరికొందరు స్థలాన్ని అక్రమించుకుని పర్మినెంట్ రేకుల షెడ్‌లు ఏర్పాటు చేసుకుని, షాపులు తెరవకుండా వృధాగా ఉంచుతున్నారు. మున్సిపాలిటీ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, ఎవరిని అడగకుండా సిమెంట్, కాంక్రిట్‌తో నిర్మించి శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్నారు. 42 ఆర్‌ఓబి పిల్లర్లలో ఇరుపక్కల ఎక్కడ గోనసంచి పర్వడానికి స్థలం లేకుండా పోయింది. గడిచిన 10 ఏళ్ల కాలంలో ఎంతోమంది మున్సిపల్ కమీషనర్లు వచ్చిన, పాలకవర్గాలు మారిన ఆ మున్సిపల్‌లో పనిచేస్తున్న ఉద్యోగి మాత్రం తమదైన రాజకీయ ముసుగులో ఆయన ఇంతకాలం వసూలు చేసిన దానిపై షాపులు కోల్పోయిన వారు తిట్టిసాపిస్తున్నారు. ఏదిఎమైనప్పటికి ఆర్‌ఓబి నిబంధనల ప్రకారంగా రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ నిబంధనల ప్రకారంగా ఆర్‌ఓబి బ్రిడ్జి కింద ఎక్కడ కూడా ఇరుపక్కల ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. ఆ మున్సిపాలిటీకి ఆర్థికంగా పరిపుష్టి ఉంటే హైద్రాబాద్ రాజదాని మాదిరిగా పట్టణాన్ని సుందరంగా చూపించేందుకు పూల మొక్కలు, ఆకర్షణీయంగా ఉండే మొక్కలను పెంచి, పట్టణ ప్రజలకు అహ్లాదంగా అందించాలే తప్ప. ఆక్రమణలు ఎట్టిపరిస్థితులో ప్రోత్సహించవద్దని పట్టణంలోని విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ కమీషనర్ అయాజ్, మున్సిపల్ సిబ్బందికి అండగా నిలుస్తామంటున్నారు. జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో ఎక్కడ



అక్రమణలు లేకుండా నెలరోజుల్లోగా క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలు మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీని, చుట్టు పరిసరాలను నిబంధనలకు లోబడి కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చట్టానికి లోబడి పనిచేస్తున్నానని కమీషనర్ అయాజ్ తేల్చి చెప్పారు. షాపుల తొలగింపులో ఉపాది కోల్పోయిన 60ఏండ్ల మహిళ కన్నీంటి పర్యాంతం కాగా, కమీషనర్ అమెను ఓదార్చి మరోచోట అడ్డా చూపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, టిపివో శ్రీధర్, టిపిబిఓ దీపిక, ఆర్‌ఐ భాస్కర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు రామరాజు, రాజు, నాగరాజు, మాదవ్‌లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక పూజలతో.. అలరారుతున్న జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా మారిన జమ్మికుంట పట్టణంలో నిత్యం ఎదో ఒక ఆలయంలో ప్రత్యేక పవిత్ర పూజలు జరుగుతూనే ఉంటాయి. అందులో ముఖ్యంగా అపరశబరిమలైగా పేరుగాంచిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యం పవిత్ర పూజలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే ఆషాడమాసం సప్తమి తిథి అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం కావడంతో బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో గణపతిహోమంతో పాటు అయ్యప్ప స్వామికి నవవిధ అబిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత వారం రోజుల క్రితం శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రులు సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్



గురుస్వామి ఆధ్వర్యంలో తొమ్మిది మంది స్వాములు వారాహి దీక్షలు స్వీకరించగా, ఉత్తర నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ మాజీ కోశాధికారి గందె గణేష్‌తో పాటు మరో నలుగురు మండల పూజ మహోత్సవాలకు అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షలు స్వీకరించారు. దీనితో ఆలయ ప్రాంగణం అద్యాత్మిక పూజలతో నిత్యం అలరారుతున్నది. ఈ నెల చివరి వారంలో ఓనం పూజ మహోత్సవానికి మాలలు ధరించడానికి అధిక సంఖ్యలో సమాయత్తం అవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్



గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత శివప్రసాద్ గురుస్వామి, అడువాల శ్రీదర్‌గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, చిన్ని వెంకట్‌రెడ్డి గురుస్వామి, దాసు గురుస్వామిలతో పాటు చంద్రశేఖర్ స్వామి, సదాచారి, మురళి గురుస్వామి, ఎదులాపురం అశోక్, మిల్కూరి తిరుపతిరెడ్డి, బోనగిరి రాజేందర్, తమ్మిశెట్టి శివకుమార్, బొంగోని సదానందం, గోపి, యాద రమేష్, ఇంగిలే ప్రభాకర్‌తో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపై జమ్మికుంట చిన్నారుల నృత్య ప్రదర్శన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండపై శ్రీవారి ఆస్థాన మండపంలో బుధవారం జరిగిన సాంస్కృతి కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన జోష్నిక నాట్య కళాక్షేత్రం తరపున గురువు బాదెల స్వప్న లత ఆధ్వర్యంలో 26 మంది కూచిపూడి నాట్య కళాకారులు నాట్య ప్రదర్శన చేసి తిరుమల భక్తులను అలరించారు. తిరుమల శ్రీవారి సేవలో ఈ ప్రదర్శన చేసినందుకు గాను చిన్నారులందరు వారి తల్లిదండ్రులు సంతోషం




వ్యక్తం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన టిటిడి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నడిగూడెం, జూలై 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామ సమీపాన నీటి కుంటలో గుర్తుతెలియని మృతదేహాన్ని నడిగూడెం పోలీసులు గుర్తించారు. ఎస్సై అజయ్ కుమార్ సంఘటన వివరాలను విలేకరులకు బుధవారం తెలిపారు. పురుష మృతదేహం నీటి కుంటలో లభ్యమయింది. గుర్తు తెలియని వ్యక్తులు ఉరివేసి చంపినట్లు అనుమానిస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడి కుడి చేతికి స్టీల్ కడియం ఉంది. గులాబీ రంగు చొక్కా, లైట్ బ్లాక్ కలర్ పాయింట్ ధరించాడు. జేబులో బీడీ ప్యాకెట్ కనిపించిందన్నారు. వయస్సు 25 నుండి 30 సంవత్సరాలు ఉంటాయి అన్నారు. కొన్ని రోజులుగా 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన పురుషుడు కనిపించకుండా ఉంటే మునగాల సీఐ మొబైల్ నెంబర్ 8712686011 కు సమాచారం ఇవ్వాలన్నా రు.


## రాజాపేటలో బేకరీలపై కేసు నమోదు

రాజాపేట, జులై 2 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని బేకరీలపై బుధవారం పోలీసులు కేసులు నమోదు చేశారు. రాజపేట లోని ఎస్ఎల్ వి బెంగులూరి అయ్యంగారి బేకరీ, బెంగులూరి బేకరీ లో హానికర కెమికల్స్ తో ఆహార పదార్ధాలను తయారు చేసి ప్రజలకి అమ్ముతున్నారనే సమాచారం మేరకు రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. అనిల్ కుమార్ బేకరీ లో రైడ్ చేసి చూడగా కొన్ని హానికర కెమికల్స్ ని పట్టుబడగా బేకరీ యజమానుల పైన కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో యువకుని మృతి..

కోదాడ, జులై 2, ప్రభాతవార్త:



బుధవారం ఉదయం వాకింగ్ కొరకై వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో ఉత్తం పద్మావతి నగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఏఐఆర్ఎఫ్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ డి. రాజేశ్వర్ అధ్యక్షతన ఆన్‌లైన్ నేరాలు, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా హెల్ప్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో స్టేట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. శ్యామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎండి. మొయినుద్దీన్, విద్యాసాగర్, ట్రెజరీ టి. వెంకటస్వామి, ఖాదర్ ఖాన్, శీలం మల్లేశం, కాజా మైనుద్దీన్, బి. సమ్మయ్య, పరశురాములు, బి. చంద్రయ్య, లక్ష్మి, రాధమ్మ, హుస్సేన్, ఎస్. పోచయ్య, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి



*అనంతగిరి జులై 02 ప్రభాత వార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిరక్ష ్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిరక్ష ్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిరక్ష ్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిడిఎస్యు డివిజన్ నాయకులు ఉమేష్, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డబ్బా కోట్లు తొలగించవద్దంటూ ఆందోళన.



*కోదాడ, జూలై 2, ప్రభాతవార్త:*
పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని, ఇప్పటికిప్పుడు తమను ఖాళీ చే పిస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.

## వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

*నడిగూడెం, జూలై 2, ప్రభాత వార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు 18000 వేల రూపాయలు ఇవ్వాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 47 79 ను రద్దు చేయాలన్నారు. తొలగించిన గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. నాలుగు కేటగిరీల వ్యవస్థను రద్దు చేయాలన్నారు. అందరికీ సమాన వేతనం ఇవ్వాలని కోరారు.

## విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ




*అనంతగిరి జులై 02 ప్రభాత వార్త:*
మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ      శ్రీ నరసయ్య విద్యార్థులకు బ్యాగులను పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కాంక్షి      ంచారు. కాంక్షి      ంచారు. ప్రేవైట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రభుత్వం శ్రద్ధతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బోధన పరికరాలు సమకూర్చడమే కాకుండా ఉన్నత విద్యావం తులైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్న విషయాన్ని తల్లిదం డ్రులు మరవరాదన్నారు. మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్ అందిస్తూ నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్, ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్, సీఆర్పి వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



*కోదాడ, జూలై 2, ప్రభాతవార్త:*
సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని, ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల జులై 2 ప్రభాతవార్త*
అర్హులైన లబ్ధిదారులందరు సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యం పి డి ఓ రమేశ్ దిన్ దయాళ్ అన్నారు. బుధవారం కలకోవ గ్రామం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అర్హులు ప్రతి పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం లో ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా అధికారులు పనిచేయడం జరుగుతుందని తెలిపారు .గృహ జ్యోతి ఉచితగ్యాస్ సిలెండర్ కు దరఖాస్తు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి రెండవ ధప అవకాశం ప్రభుత్వమే కల్పిస్తున్నదన్నారు. ప్రజా పాలన దరఖాస్తు దారులు ఇప్పటికీ ఏమైనా పథకం అందకపోవడం తో తిరిగి మండల అభివృధి కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల. లక్ష్మణ్ సారధి కళాకారులు పాలకుర్తి .శ్రీకాంత్, పల్లెల. రాము ,గంట. భిక్ష పతి గడ్డం ఉదయ్ ,పాక ఉపేందర్ కుందమల్ల నాగలక్ష్మి      శ్రీ, గజ్జి మంజుల ,సిరి పంగి రాధ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## కోదాడ




## పత్తి పైర్లకు ఊరటనిచ్చిన వర్షం

*నడిగూడెం, జూలై 2, ప్రభాతవార్త:*
రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో సాగుచేసిన పత్తిపైర్లకు ఊరట కలిగించింది. జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో పత్తి సాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు మొహం చాటేయ డంతో పత్తిపైర్లు ఎండిపోయాయి. కొన్నిచోట్ల పత్తి గింజలు మొలకెత్తలేదు. దీంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మండలంలో ని బృందావనపురం, వేణుగోపాల పురం, కరివిరాల, చెన్నకేశవపురం , నడిగూడెం తదితర గ్రామాలలో పత్తి సాగు చేశారు. ఎండిపోతున్న తరుణంలో వర్షాలు కురవడంతో పత్తి పైర్లు కు ప్రాణం పోసినట్లు అయింది. రైతులు ఉపశమనం పొందారు. ఈ సంవత్సరం అదునులో రైతులు పత్తి సాగు చేసి ఆశించిన దిగుబడి పొందవచ్చని భావించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పైర్లు ఎండిపోయి ఆందోళన చెందారు. జూలై మాసంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వానాకాలం వరి సాగు పనులు ముమ్మరం చేస్తున్నారు. వర్షాలకు భూమిలో తేమశాతం కొంతమేరకు పెరగడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరు నాటికి నాట్లు వేసే కార్యక్రమం పూర్తిచేసే దిశగా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచుకున్నారు.

## విద్యార్థులకు డైరీలు పంపిణీ



*నడిగూడెం, జూలై 2, ప్రభాతవార్త:*
మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులకు కోదాడ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు బుధవారం డైరీలను పంపిణీ చేశారు. ఉచితంగా డైరీలను అందించారు. ఫౌండేషన్ సభ్యులు బట్టు కేశవ్ పంత్, కొత్తపల్లి రాము లు 150 డైరీలు విద్యార్థులకు అందజేశారు. మైత్రి ఫౌండేషన్ ఫౌండర్ జబ్బార్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇకముందు కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ డైరీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీర శేఖర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి



*నడిగూడెం, జూలై 2, ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. బుధవారం స్థానికంగా ఉపాధి పథక ఫీల్డ్ అసిస్టెంట్ల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలను కాలరాస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరట్ల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వేగవంతం చేసేందుకు చర్యలు

*బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు మండల అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సూచన మేరకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి అవసరమయ్యే సిమెంట్, స్టీల్, కంకర, ఇసుక తో పాటు అవసరమయ్యే సామాగ్రిని తక్కువ ధరకు అందించే విధంగా చర్యల్లో భాగంగా సంబంధిత యాజమాన్యాలతో సమావేశంలో చర్చించారు. సమావేశంలో పాల్గొన్న యాజమాన్య సంస్థలతో పాటు ట్రాక్టర్ యజమానులు తాపీ మేస్త్రీ సానుకూలంగా స్పందించి త్వరలోనే తమ నిర్ణయాన్ని తెలుపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం లబ్ధిదారులకు ఊరటనిచ్చేందుకు చర్యలు చేపడుతుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పునాది పనులు కూడా చేపట్టలేని వారి నీ దృష్టిలో పెట్టుకొని మండలాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి



కంపెనీ యాజమాన్యాలతో, పాటు దుకాణాల యజమానులు, పనులు చేసే తాపీ మేస్త్రి తో పాటు పలువురితో సమావేశాలు ఏర్పాటు చేసి తక్కువ ధరలకు సామాగ్రి ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గీత, ఏఎస్ఐ శ్రీనివాస్ రాజు , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలి

*బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త:*

ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ కోరారు. గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ నాయకులతో కలిసి బుధవారము స్థానిక మండలం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసినాలుగు లేబర్కోడ్లనుతీసుకొచ్చివాటికి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము తీవ్రంగా ప్రయత్నిస్తున్నది అని అన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు.చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లనులను అమలు తక్షణమే రద్దు చేయాలని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు ముఖ్య మంత్రి గారిచ్చిన హామీ ప్రకారము గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి, జీవో నెంబర్60 ప్రకారముస్వీపర్లకు 15,600 పంపు ఆపరేటర్లకు ఎలక్ట్రీషన్లకు డ్రైవర్లకు కారోబార్లకు బిల్ కలెక్టర్లకు 19500 నిర్ణయించాలిఅని అన్నారు. పంచాయతి సిబ్బందిని కూడా,రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. జీవో నెంబర్ 51సవరించాలని



అన్నారు అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, 60 సంవత్సరాల పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వము 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని, వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని అన్నారు ప్రమాదంలోమరణించిన కార్మికుని దహనసంస్కారాలకు పదివేల రూపాయలు కాకుండాకనీసం30వేల రూపాయలు ఆర్థిక సహాయము అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్టయాదమ్మ, జిపి వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, జి పి వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మంద యాదగిరి, సిల్వర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి కంపెనీ ప్రమాదంపై విచారణ జరిపించాలి

*భువనగిరి రూరల్ జూలై 2 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచి కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందని,యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం హాస్యాస్పదం అని అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం వెనక మతలాబు ఏంటని ప్రశ్నించారు.



సంఘటనాస్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి మృతి చెందిన వారి కుటుంబాలకు కోటి రూ. నష్టపరిహారం ప్రకటించి యాజమాన్యం చెల్లిస్తుందని చెప్పటం సమంజసమేనా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన మండలి నూతన కార్యవర్గం ఎన్నిక

*: ఆత్మకూరు(ఎం), జూలై 2 ప్రభాతవార్త:*

నేతాజీ యువజన మండలి నూతన కార్యవర్గాన్ని బుధవారం అఖిలపక్ష నాయకులు, నేతాజీ యువజన మండలి సభ్యుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యాస మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుండెగాని కిరణ్ గౌడ్, గడ్డం సతీష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దొంతరబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ...సంఘం యొక్క అభివృద్ధి కొరకు తను కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘము యొక్క అభివృద్ధితో పాటు పట్టణంలోని పలు సేవా కార్యక్రమం చేపడతానని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, జిల్లాల శేఖర్ రెడ్డి, బీసు చందర్ గౌడ్, నోముల వెంకట్ రెడ్డి, గజరాజు కాశీనాథ్, బొబ్బల ఇంద్రారెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, బండారి సత్యనారాయణ, ఎలగందుల శ్రీనివాస్, నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, పోతగాని మల్లేష్, దొంతర బోయిన భాస్కర్, ప్రతికంఠం శాంతన్ రాజు, మాజీ కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.






## యాస నర్సింహారెడ్డిని పరామర్శించిన జిల్లా ఫోటో గ్రాఫర్స్ కమిటీ



*బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త*

:మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ యాస నర్సింహారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఫోటో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నర్సింహారెడ్డిని పరామర్శించారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్పల రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మగోని గణేష్, చిల్లా హరి రెడ్డి, అప్పం అంబరీష్, మొరిగాడి శ్రీనివాస్, పబ్బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



*ఆత్మకూరు(ఎం), జూలై 2 ప్రభాతవార్త:*

మండలంలోని ఖప్రాయపల్లి గ్రామానికి చెందిన గూండా వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.వారి కుటుంబాన్ని బిఆరెస్ పార్టీ గ్రామశాఖ పరామర్శించి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగరి మైసయ్య, బీయారెస్వీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, జిల్లా నాయకులు కాంభోజు భానుప్రకాష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నూనెముంతల విజయ్ కుమార్, జిల్లాల శ్రీను, ఆకిరెడ్డి శ్రవణ్, పోరెండ్ల శెట్టియ్య, కోట ఉపేందర్, దేవినేని శంకరయ్య, అన్వార్, మారోజు రాములు, పర్నె ప్రభాకర్ రెడ్డి, గూండా సోమయ్య, గదాగాని మధు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం), జూలై 2 ప్రభాతవార్త :*

అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన గజరాజు నిర్మల ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సాటి పూర్వ విద్యార్థి మిత్రులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 1997 పదవ తరగతి చదివిన మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.60,000 సేకరించిన నగదును మృతి చెందిన నిర్మల కూతురు పేరు మీదు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆత్మకూర్ (ఎం) బ్రాంచ్ లో ఫిక్స్ డిపాజిట్ జమచేసి ధ్రువపత్రాలను బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ...ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా ఉండి కష్టసుఖాలను పాలువంచుకోవాలన్నారు. మిత్రుడు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజరాజు కాశీనాథ్, కోరే బీరప్ప, తౌర్ర విష్ణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వుల ప్రకారమే భవనంపై అధికారులు చర్యలు

### ...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సంబంధం లేదు
### .... కొరిమి ఓంకారం,అనంత చంద్రశేఖర్ గౌడ్



*చండూరు,2జులై,(ప్రభాతవార్త):*
చండూరు మున్సి పాలిటీలో మాజీ మున్సి పాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన వ్యాపార భవనాన్ని అధికారులు కోర్టు తీర్పు ప్రకారమే కూల్చివేశారని,అందులో కాంగ్రెస్‌పార్టీకిగానీ,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిగానీ ఎలాంటి సంబంధంలేదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం,మున్సి పాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం చండూరులోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపట్టడమేకాకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారని అన్నారు.బిసి బిడ్డగా గత మున్సిపల్ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారిని వేధిస్తుంటే రాజగోపాల్‌రెడ్డి చేరదీసి రాజకీయ భిక్ష పెట్టిన సంగతి మర్చిపోయారా అని అన్నారు.రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే నియోజకవర్గానికి గత ఉప ఎన్నికల్లో నిధులు వచ్చాయని అన్నారు.ఎన్నికల పేరుతో ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు తేలేదన్నారు.కాంగ్రెస్ అవినీతి చేసిందన్న ప్రభాకర్‌రెడ్డి వార్డెన్‌గా పని చేసినప్పటినుండి చర్చకు సిద్ధమన్నారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమ భూ దందాలు అన్నీ బయటకు తీస్తామని,ఒక్కొక్కరుగా జైలుకు పోవడంఖాయమన్నారు.వ్యాపారస్తుల విజ్ఞప్తిమేరకే రోడ్డు కదింపు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.హైద్రాబాద్‌రోడ్‌లో బిఆర్ఎస్ నాయకులు ఒక వ్యాపారినుండి డబ్బులు తీసుకొని రోడ్డుపై గోడను నిర్మించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్,కోడి శ్రీనివాసులు,గంట సత్యం,పల్లె వెంకన్న, భూతరాజు ఆంజనేయులు,కావలి ఆంజనేయులు, కలిమికొండ జనార్దన్, అబ్బనబోయిన లింగయ్య,నల్లగంటి మల్లేష్, మంచుకొండ సంజయ్,కట్ట భిక్షం,కడారి లక్ష్మణ్‌యాదవ్,వంతంగి గిరి,బొమ్మరబోయిన సైదులు,ఇరిగి వెంకటేశం,గండూరి జనార్దన్, కారింగు రామ్మూర్తి,సయ్యద్ జావిద్,తదితరులు పాల్గొన్నారు.




## చదువు మధ్యలో ఆపేసినవారికి ఓపెన్ స్కూల్ వరం

*చింతపల్లి,2జులై,(ప్రభాతవార్త):*



గ్రామాల్లో చదువు మధ్యలో ఆపేసినవారికి ఓపెన్ స్కూల్ ఒక వరమని చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమావత్ లక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.అనివార్య కారణాల వల్ల మధ్యలో చదువు మానేసినవారికి ఓపెన్ 10వ తరగతి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. చదువు మానేసినవారు సద్వినియోగం చేసుకుని,పదవ తరగతి ఉత్తీర్ణులు కావాలన్నారు. ఓపెన్ టెన్త్ రెగ్యులర్ విద్యతో సమానమని,తరగతులకు హాజరై అధికమార్కులు సాధించాలని అభ్యాసకులకు సూచించారు.ఈ నెల 11వరకు సాధారణ ఫీజు ఉంటుందని, ఈ నెల 12వ తేదీనుండి ఆగష్టు 12వరకు లేట్‌ఫీజ్ చెల్లించి ఏ 1 సెంటర్ 291301జెడ్పీహెచ్ఎస్ చింతపల్లి అని మీసేవలో ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు.వదవనివారు ఈ సదవకాశాన్ని వాడుకుని పై చదువు కొనసాగించుకోవాలని,అభివృద్ధిలోకి రావాలని లక్ష్మి కోరారు.

## కేంద్రప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి

*మర్రిగూడ,2జులై,(ప్రభాతవార్త):*



దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోడీ విధానాలపై ఉద్యమించాలని ,భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న అఖిలభారత యువజన సమైక్య నల్లగొండజిల్లా అధ్యక్షులు బూడిద సురేష్‌ను బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ విధానాలు దేశానికి ప్రమాదమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలు అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని ప్రతిష్టను దేశ పౌరులు తిప్పికొట్టాలని అన్నారు.భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో మోడీ విఫలమవడం,మౌనం వహించడం సిగ్గుచేటన్నారు.అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని వెళుతున్నమమ్మల్ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



*మఠంపల్లి. జులై 02 (ప్రభాతవార్త):*
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి



*గరిడేపల్లి, జూన్ 2, (ప్రభాతవార్త*
:ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కల్మలచెరువు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.( గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుండెబోయిన అచ్చమ్మ(60) గత మూడు రోజులుగా కురుస్తున్న వానలకు ఇంట్లో ఉన్న వస్తువులను తొలగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## వరినేరుగా విత్తుకోవడమే మేలు..



*కూసుమంచి, జులై2 (ప్రభాతవార్త) :*
ప్రస్తుత కాలంలో వరి నేరుగా విత్తుకోవడమే మేలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. బుధవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో మేకల వీరభద్రం అనే రైతు వ్యవసాయ పొలంలో వరిని నేరుగా విత్తే విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నేరుగా విత్తడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ వానాకాలంలో ఇంకా నార్లు పోసుకోని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టిడ్రిల్లు పద్ధతులను అవలంభించడం శ్రేయస్కరమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని, సుమారు ఎకరానికి రూపాయలు 7వేల నుండి 8వేల వరకు ఆదా చేయవచ్చని, అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించాలని సూచించారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి.!! : పోకల

### బ్లాక్ మార్కెట్ కు తరలుతున్న యూరియా నిల్వలు.

*గరిడేపల్లి,జులై 2, (ప్రభాతవార్త :*



రైతులకు వానాకాలం సీజన్ లో తీవ్రంగా యూరియా కొరత ఏర్పడే ప్రమాదం వున్నదని యూరియా కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఇప్పటికే యూరియాను బ్లాక్ మార్కెట్ దళారుల గోదాంలలో నిలువలు చేశారని,బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. వానాకాలం ప్రారంభం లోనే ఇలా ఉంటే,ఇక ముందు,ఎలా ఉంటుందోనని ఆలోచిస్తేనే భయంగా ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి రాబోయే రోజుల్లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని, అంతేకాకుండా అధిక ధరలకు అమ్మకుండా చూడాలని,ప్రభుత్వం అందుకు తగ్గ ప్రణాళికలను తయారు చేసుకొని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కరపత్రం ఆవిష్కరణ



*మఠంపల్లి. జులై 02 (ప్రభాతవార్త*
. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఈనెల 6న జరగనున్న తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంలో రానున్న భక్తులకు భోజనం ఏర్పాట్లు తదితర అంశాలపై సత్ర కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సత్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికి పాటి జగన్నాథ చారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సత్రం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కొండ త్రయంబకాచారి చేపూరి నరసింహ చారి నాసరయ్య చారి ములుగు విష్ణుమూర్తి నవీన్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## బస్సును చూసి భయపడకండి.. అధార్‌కార్డు ఇందులో చెల్లుతుంది.. రండి.. కండక్టర్ మొర..




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో హామీలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరికి అధార్‌కార్డు పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు అధార్ కార్డు ఆధారంగానే ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీనితో ప్రయాణికులలో మహిళ ప్రయాణికుల సంఖ్య ఘణనీయంగా పెరగిపోయింది. మహిళ ప్రయాణికుల తాకిడిని తట్టుకోవడానికి అదనపు బస్సులు కావల్సి వచ్చినవి. దీనికి తోడు అధార్‌కార్డుతో మహిళ ప్రయాణికులు బస్సులలో కిక్కిరిసిపోగా, డబ్బులు చెల్లించిన పురుష ప్రయాణికులు బస్సుల్లో నిలబడి దగ్గర, దూరం అనే తేడా లేకుండా చాలా కాలం అష్టకష్టాలు పడ్డారు. దీనితో అర్టీసీ అధికార యంత్రాంగం సూపర్ ఎక్స్‌ప్రెస్‌లకు తగ్గించి, అదే బస్సులకు రంగు మార్చి డిలక్స్ బస్సులుగా కొత్త రూపును ఇచ్చిందని పురుష ప్రయాణికులు

వాపోతున్నారు. దీనితో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య గతంలో కంటే కొంత తగ్గిపోయింది. డిలక్స్, సూపర్ లక్సరీ, రాజదాని, గరుడ లాంటి బస్సుల్లో అదార్ కార్డు అనుమతించబడదు. ఇటీవల కరీంనగర్ ఆర్టీసీ రీజియన్‌లోకి అనేక డిపోలకు ఎలక్ట్రిక్ బస్సులు అట్టహాసంతో హార్బాటంగా రోడ్డు మాదికి వచ్చాయి. అయితే ఈ బస్సులను చూసి గ్రామీణ మహిళ ప్రయాణికులు బస్సులు.. జోర్దార్ రంగులతో ఉండడంతో బస్సులో సీట్లు ఖాళీగా ఉన్న అందులో అధార్ కార్డు చెల్లుతుందో.. లేదో నన్న సందేహంతో ఎలక్ట్రిక్ బస్సులు ఎక్కలేకపోతున్నారు. బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ బస్సు అందులో సీట్లు ఖాళీగా ఉన్నప్పటికి మహిళ ప్రయాణికులు స్వయంగా ఎలక్ట్రిక్ బస్సు కండక్టర్ అమ్మా బస్సును చూసి భయపడకండి.. ఇది కూడా ఎక్స్‌ప్రెస్ బస్సే.. అధార్ కార్డు ఇందులో అనుమతించడం జరుగుతుంది. రండి బస్సు ఎక్కండి అంటూ మహిళ ప్రయాణికులకు విజ్ఞప్తి చేయడం అక్కడ ఉన్న తోటి ప్రయాణికులను సంబరమశ్చార్యాలకు గురి చేసింది. ఇంకా రానున్న రోజుల్లో అర్టీసీ రూపురేఖలు ఇంక ఎలా మారనున్నాయో.. అంటూ మహిళ ప్రయాణికులు వాపోతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండ లంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి (ఎడ్ల) సమ్మయ్య అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో బుధ వారం నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజిగిరిషరీఫ్‌లోని మృతుడి ఇంటికివెళ్లి సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యాన్ని వారి కుటుంబాన్ని అందజేసారు. సమ్మయ్య మృతికి గల కారణాలను ఆయన కుమారుడు అంబేద్కర్, జగ్‌జీవన్‌లను అడిగి తెలుసుకున్నారు. మృతుడు సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కోరుకున్నట్లు నాగరాజు తెలిపారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి రంజీత్‌రెడ్డి, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



చిట్యాల, జులై 2, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాలుగు, ఏడవ వార్డులలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి మురుగు కాలువల వెంట గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. నీటి నిల్వలు ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ స్ప్రే చేయలని సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, నరసింహ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిత్యవసరకుల పంపిణీ

చిట్యాల, జులై 2, ప్రభాతవార్త



స్తత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం కూనూరు నర్సింహకు నిత్యావసర సరుకులను అందజేశారు. గాయాలతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య భజన మండలి వారికి సమాచారం అందజేయడంతో వారు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్షి ౖ, చందా వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నకిరేకల్. ప్రభాతవార్త. జూలై.0 2

మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డుకు చెందిన అతి నిరుపేద కుటుంబ మైన బంటు పాపారావు భార్య బంటు దుర్గమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసంలో పార్థివదేహానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలు గాజుల సుకన్య శ్రీనివాస్ నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రేపు హైదరాబాద్‌కు తరలిరండి: రవీందర్

నకిరేకల్ .ప్రభాతవార్త. జూలై.0 2

4వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే కార్యకర్తల సమావేశానికి పార్టీ



నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ ఖమ్మం పార్లమెంట్ సమన్వయకర్త దైద రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం రోజు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సందేశం ఇచ్చే సమావేశానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ఆయన కోరారు. గ్రామ శాఖల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతోపాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎంపి రఘురామ రెడ్డి డిసిసి అధ్యక్షులు మరియు ఎమ్మెల్యేలు ,కార్పొరేషన్ చైర్మన్‌లు ,వివిధ హోదా గల నాయకులు హాజరయ్యారని రవీందర్ తెలిపారు.




## రామచంద్ర రావు ను సన్మానించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు



చిట్యాల, జులై 2, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ ఎం రామచంద్ర రావు ను హైదరాబాదులోని హైకోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది, బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చిట్యాల, జులై 2, ప్రభాతవార్త

జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ నాయకులు స్థానిక కనకదుర్గ దేవాలయ ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, ఎద్దులపూరి కృష్ణ, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, పోకల అశోక్, దేశపాక రాజేష్, ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

చిట్యాల, జులై 2, ప్రభాతవార్త



క్తేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. బుధవారం యూనియన్ బాధ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కి సార్వత్రిక సమ్మె నోటీసు ను అందజేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే కేంద్ర బిజేపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నర్సింహా, నాయకులు జడల నర్సింహా, జిట్ట నరేష్, బాకీ అండాలు, పులిగిళ్ళ పద్మ, జనపాల జ్యోతి, శోభ, లింగస్వామి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు డైరీలు పంపిణీ

నడిగూడెం, జూలై 2, (ప్రభాతవార్త):

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులకు కోదాడ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు బుధవారం డైరీలను పంపిణీ చేశారు. ఉచితంగా డైరీలను అందించారు. ఫౌండేషన్ సభ్యులు బట్టు కేశవ్ పంత్, కొత్తపల్లి రాము లు 150 డైరీలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ ఫౌండర్ జబ్బార్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇకముందు కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ డైరీలను విద్యార్థులు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీర శేఖర్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

నడిగూడెం, జూలై 2, (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. బుధవారం స్థానికంగా ఉపాధి పథక ఫీల్డ్ అసిస్టెంట్లు తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలను కాలరాస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ



కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరట్ల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

...... కోదాడ, జూలై 2, (ప్రభాతవార్త):

సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని, ఒపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా




స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నారు. రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి



అనంతగిరి జూలై 02 (ప్రభాత వార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికి 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిడిఎస్యు డివిజన్ నాయకులు ఉమేష్, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డబ్బా కోట్లు తొలగించవద్దంటూ ఆందోళన

........ కోదాడ, జూలై 2, (ప్రభాతవార్త):

పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కొట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారులు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని, ఇప్పటికిప్పుడు తమను ఖాళీ చే పిస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.



## పత్తి పైర్లకు ఊరటనిచ్చిన వర్షం

నడిగూడెం, జూలై 2, (ప్రభాతవార్త):

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో సాగుచేసిన పత్తిపైర్లకు ఊరట కలిగించింది. జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో పత్తి సాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు మొహం చాటేయడంతో పత్తిపైర్లు ఎండిపోయాయి. కొన్నిచోట్ల పత్తి గింజలు మొలకెత్తలేదు. దీంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మండలంలో ని బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవపురం , నడిగూడెం తదితర గ్రామాలలో పత్తి సాగు చేశారు. ఎండిపోతున్న తరుణంలో వర్షాలు కురవడంతో పత్తి పైర్లు కు ప్రాణం పోసినట్లు అయింది. రైతులు ఉపశమనం పొందారు. ఈ సంవత్సరం అదునులో రైతులు పత్తి సాగు చేసి ఆశించిన దిగుబడి పొందవచ్చని భావించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పైర్లు ఎండిపోయి ఆందోళన చెందారు. జూలై మాసంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వానాకాలం వరి సాగు పనులు ముమ్మరం చేస్తున్నారు. వర్షాలకు భూమిలో తేమశాతం కొంతమేరకు పెరగడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరు నాటికి నాట్లు వేసే కార్యక్రమం పూర్తిచేసే దిశగా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచుకున్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నడిగూడెం, జూలై 2, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామ సమీపాన నీటి కుంటలో గుర్తుతెలియని మృతదేహాన్ని నడిగూడెం పోలీసులు గుర్తించారు. ఎస్సై అజయ్ కుమార్ సంఘటన వివరాలను విలేకరులకు బుధవారం తెలిపారు. పురుష మృతదేహం నీటి కుంటలో లభ్యమయింది. గుర్తు తెలియని వ్యక్తులు ఉరివేసి చంపినట్లు అనుమానిస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడి కుడి చేతికి స్టీల్ కడియం ఉంది. గులాబీ రంగు చొక్కా, లైట్ బ్లాక్ కలర్ పాయింట్ ధరించాడు. జేబులో బీడీ ప్యాకెట్ కనిపించిందన్నారు. వయస్సు 25 నుండి 30 సంవత్సరాలు ఉంటాయి అన్నారు. కొన్ని రోజులుగా 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన పురుషుడు కనిపించకుండా ఉంటే మునగాల సీఐ మొబైల్ నెంబర్ 8712686011 కు సమాచారం ఇవ్వాలన్నారు. విచారణ చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో యువకుని మృతి

.......కోదాడ, జూలై 2, (ప్రభాతవార్త):

బుధవారం ఉదయం వాకింగ్ కొరకై వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో ఉత్తం పద్మావతి నగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

అనంతగిరి జూలై 02 (ప్రభాత వార్త):

మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు బ్యాగులను పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కాంక్షించారు. కాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రభుత్వం శ్రద్ధతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బోధన పరికరాలు సమకూర్చడమే కాకుండా ఉన్నత విద్యావం తులైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్న విషయాన్ని తల్లిదండ్రులు మరవరాదన్నారు. మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్ అందిస్తూ నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్, ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్, సీఆర్పి వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగుకు సన్నద్ధమవుతున్న ఆయకట్టు రైతులు

## కృష్ణ ప్రాజెక్టుల లో వరదలతో రైతులలో ఆనందం

### చెరువులు కుంటలలో సమృద్ధిగా నీరు





నేరేడుచర్ల జూలై 2 ప్రభాత వార్త

గత రెండు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో, కృష్ణ పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వస్తున్న వరదతో నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు వానాకాలం పంటకు సన్నద్ధమవుతున్నారు, గత సంవత్సరం ఊహించని విధంగా సకాలంలో కృష్ణ పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలతో శ్రీశైలం. నాగార్జునసాగర్ ప్రాజెక్ట లు నిండడంతొ ప్రభుత్వం రెండు పంటలకు సకాలంలో సాగునీరు విడుదల చేసింది. దీంతో అన్నదాతలు సాగు చేసిన పంట సరైన దిగుబడి సరైన ధర రావడంతో ఉత్సాహంతో ఉన్నారు, గత సంవత్సరం రెండు పంటలకు సాగునీరు రావడం సకాలంలో వర్షాలు కురవడంతో గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు. కుంటలలో నీరు ఉండడంతో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండడం ప్రస్తుతం కృష్ణ నది ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో శ్రీశైలం .నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి నీరు చేరుతుండడంతో ఆయకట్టు రైతులు వానాకాలం పంటకు సన్నా హాలు చేసుకుంటున్నారు. నారుమడ్లు పెంచడానికి అనుకూలంగా పొలాలని దున్ని సిద్ధం చేస్తున్నారు, విత్తనాలను. ఎరువులను కొనే పనిలో నిమగ్నమైనారు, ప్రాజెక్టులోకి నీరు చేరుతున్నందున ప్రభుత్వం ఈ సంవత్సరం కూడా సకాలంలో నీరు విడుదల చేస్తుందని ఆశాభావంతో ఆయకట్టు రైతులు వానాకాలం పంట సాగుకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమైనారు

## పాఠశాలకు జడ్జిలను బహుకరించిన పాల చైర్మన్ బాలరాజు రెడ్డి



రాజాపేట జూలై 2 ప్రభాతవార్త

రాజాపేట మండలం ముల్లగూడెం ప్రాథమిక పాఠశాలకు బుధవారం పాల సొసైటీ చైర్మన్ జొన్నపల్లి బాలరాజు రెడ్డి బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డ బోయిన పోషమా, మాలి అరుణ, తాజా మాజీ సర్పంచ్ రెడ్డబోయిన రాజు, ఉపసర్పంచి రవీందర్ రెడ్డి, నీల రాజు, జహంగీర్, రెడ్డిబోయిన కనకయ్య, మాలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బెంచీలను ప్రధానోపాధ్యాయులు జి. శ్రీకాంత్ కు అప్పగించగా ఈ సందర్భంగా దాత బాలరాజు రెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు చెప్తారు.

## నిజాముద్దీన్ మృతి పార్టీకి తీరని లోటు

### నల్గొండ ఎంపీ కొందూరు రఘువీర్ రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్,జూలై 2,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్ మృతి పార్టీకి తీరనిలోటని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.ఇటీవల మరణించిన నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను బుధవారం మండలంలోని లింగగిరి గ్రామంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి నిజాముద్దీన్ అన్నారు.గ్రామ సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ఉంచారన్నారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ నిజాముద్దీన్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యంఎల్‌సి శంకర్ నాయక్,సాముల శివారెడ్డి, చక్కర వీరారెడ్డి,అరుణ్ కుమార్ దేశ్ముఖ్,దొంగరి వెంకటేశ్వర్లు,సమ్మెట సుబ్బరాజు,ఎండి.అజీజ్ పాషా, సత్యనారాయణ,మంజు నాయక్,గంజి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్‌లేని స్కూల్‌బస్సులపై చర్యలు తీసుకోవాలి



చింతపల్లి,2జులై,ప్రభాతవార్త:

ఫిట్‌నెస్‌లేని స్కూల్ బస్సు,వ్యాన్ నడుపుతున్న చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈవో నీరుడు అంజయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దేవరకొండ డివిజన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ షేక్‌శంషొద్దిన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నాగార్జున గ్రామర్ హైస్కూల్ ఫిట్‌నెస్‌లేని వ్యాన్‌ను,అదేవిదంగా వేరే మండలానికి సంబంధించిన వ్యాన్‌ను నడుపుతై పిల్లల ప్రాణాలతో చెలగాటంఆడుతున్నారని,విచారణ జరిపి స్కూల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలోని అన్ని పాఠశాలల వ్యాన్‌లకు సంబంధించిన ఫిట్నెస్ పత్రాలను పరిశీలించాలని వినతిపత్రంలో కోరడం జరిగిందన్నారు.వారి వెంట ఎర్ర చిన్న,తదితరులు ఉన్నార్దు.

## నేడు ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి,2జులై,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నేడు గురువారం రోజున ఉదయం 12 గంటలకు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు సందర్భంగా హైద్రాబాద్‌రోడ్డులోగల పాలకేంద్రం చౌరస్తానుండి అంబేద్కర్ చౌరస్తావరకు ర్యాలీ,అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఒక ముఖ్య ప్రకటనలో తెలిపారు.

## మహాన్యూస్ తీరుపై మండిపడ్డ లింగం గౌడ్

మర్రిగూడ,2జులై,ప్రభాతవార్త:



రాష్ట్ర సాధనకోసం పోరాడిన రాజకీయ నాయకులను నెగెటివ్ కోణంలో చూడటం,వ్యక్తిత్వ సహనానికి దిగడం మంచి పద్దతి కాదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అన్నారు.తెలంగాణ నాయకత్వ విషయంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,పత్రికా స్వేఛ్చను సరైన రీతిలో ఉపయోగించుకోవాలన్నాలని ఆయన సూచించారు.మీడియా స్వీయ నియంత్రణ పాటించాలని,ఫోన్ టాపింగ్ విషయంలో కేసు విచారణలో ఏమీ తెలియకపోయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ మీద మహాన్యూస్ వ్యక్తిత్వ సహనానికి పాల్పడుతుందని అన్నారు.అన్ని పార్టీలకు సమన్వయం చేకూరేవిదంగా మీడియా సహకరించాలని లింగంగౌడ్ అన్నారు.

## విధుల పట్ల నిరక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్..

కోదాడ, జూలై 2 ,ప్రభాతవార్త:

విధుల పట్ల నిరక్ష ్యం వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సూర్యాపేట జిల్లా డిఈఓ బుధవారం సస్పెండ్ చేసినట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పోటు రవి తన విధుల పట్ల నిరక్ష ్యం వహించడంతో సస్పెన్షన్కు గురైనట్లు ఆయన తెలిపారు. జూన్ 21వ తేదీ నుండి పై అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజరు కావడంతో జిల్లా విద్యాధికారి సదరు ఉపాధ్యాయుని సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.


## రేపాలలో రోడ్డు జలమయం



మునగాల జులై 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేపాల గ్రామంలో రోడ్డు జలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో గ్రామంలో నడిరోడ్డుపై నీళ్లు నిలిచి పాదాచార్లు కూడా నడవలేని పరిస్థితి దపరించిందన్నారు. ఇదిలా ఉంటే వర్షాకాలం లో వచ్చే సీజన్ వ్యాధులకు నీటిలో పుట్టే దోమలకు ప్రజల ప్రాణాల పరిస్థితి ఏమవుతుందని పలువు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు అటుగా వెళ్లాలని ప్రయాణికుల పరిస్థితి ఆగమే గోచరంగా తయారైంది. రోడ్డు కిరువైపులా నడిచే బాట కూడా లేకపోవడంతో నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డుపై పోయే వాహనాలతో నీటి ప్రవాహం చిందించి ఇరుపక్కల వెళ్లే వారిపై పడుతున్నట్లు పలువురు తెలుపుతున్నారు. నిత్యం తిరిగి రహదారి పైనే నీరు ఆగటం పట్ల ప్రజలు అసహనాన్ని గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు తలపిస్తున్న రోడ్లను నీటిని తొలగించి ప్రయాణికులు ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## బేగంపేట వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా



రాజాపేట జూలై 2 ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట వాగు నుండి బేగంపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్లు బుధవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాయి. పలు ట్రాక్టర్లు బేగంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల కు అనుమతి తీసుకొని తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం కు సాయంకాలం సమయంలో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సు



తుర్కపల్లి, జూలై 2 ప్రభాత వార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్న గోపి ఆయుర్వేద చికిత్స యొక్క గొప్పతనం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య, భార్గవ రామారావు, కోటేశ్వరరావు, ఆకుల లక్షి ్మ, పడాల చంద్రం, ఆకుల దేవయ్య, పెద్దాకుల బలరాం, కందుకూరి అమర్నాథ్, సిద్ధులు, మడిగే స్వప్న, సుంకరి కుమార్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అరాచకాల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి రూరల్ జూలై 2 (ప్రభాతవార్త):



పట్టణ కేంద్రంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో సి డి ఈ డబ్ల్యూ, మహిళా పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య, సి డి ఈ డబ్ల్యూ కౌన్సిలర్స్ సరిత, స్వర్ణలత, ప్రసన్న లక్ష్మి, స్నేహలత, సఖి సెంటర్ నిర్వాహకులు వినీల, సార్ప్ ఎన్జీవో డాక్టర్ ప్రమీల హాజరై మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు భయపడకుండా వెంటనే 100కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రాములు, ఎఎస్ఐ నుస్రత్ అలీ, హెడ్ కానిస్టేబుల్ వేదవతి, సిబ్బంది రమేష్, లక్ష్మయ్య, ఉమెన్ కానిస్టేబుల్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక రిచ్ దారిని



# మళ్ళించాలని గ్రామస్తుల వినతి

నాగారం జూలై 02 (ప్రభాతవార్త)

నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం గ్రామ సమీపంలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ దారిని మళ్లించాలని బుధవారం పేరబోయిన గూడెం గ్రామస్తులు డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం కి మరియు ఎస్ఐ ఐలయ్య లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ లకు సంబంధించిన ట్రాక్టర్లు ఒకేదారి గుండా వెళుతున్నందున అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు. జాజిరెడ్డిగూడెం ఇసుక రీచ్ కి ప్రత్యేకమైన దారి ఉన్నప్పటికీ అక్కడి అధికారులు దానిని ఉపయోగించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామం నుండి పిల్లలను పాఠశాలకు పంపించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ధర్నాలు రాస్తా రోకో లు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండమల్ల బిక్షం పేరబోయిన ఉప్పలయ్య దొడ్డి రాములు వెంకన్న లింగయ్య సోమయ్య సైదులు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నూతనకల్,జూలై 2 (ప్రభాత వార్త):

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు రేపాక లింగయ్య బయ్య దేవేందర్ లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని పాఠశాలలలో డిటిఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆత్మకూరు(ఎం), జూలై 2 (ప్రభాతవార్త):



మండలంలోని సర్వపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి తల్లి ఆనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి మృతురాలి భౌతికకా యంపై పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాద సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్... జూలై 02 (ప్రభాతవార్త



. మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పిట్టల వీరయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు బుధవారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక ససహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏర్పుల నరేష్ గాజుల ఉపేందర్ బొడ్డు వెంకన్న ప్రవీణ్ గాజుల సుదర్శన్ వీరస్వామి ఏర్పుల వెంకన్న ముత్తయ్య పిట్టల ముత్తయ్య బొడ్డు వీరయ్య గాజుల వీరస్వామి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు జయప్రదం చేయండి

మద్దిరాల/ జూలై 2: (ప్రభాత వార్త):

ఈ నెల 4 న మండల కేంద్రం లో జరుగు దొడ్డి కోమరయ్య వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జి యం పి ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గుండాల లింగయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రకటన లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో ఇసునూరి దొరల పాలనను వ్యతిరేకించి , కార్మిక , కర్షక బడుగు బలహీన వర్గాల వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తొలి అమరుడు దొడ్డి కోమరయ్య అన్నారు. ఆలాంటి అమరుని వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ వేడుకలకు జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య యాదవ్ హాజరు కానున్నారని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల యాదవ సంఘ సొసైటీ సభ్యులు, గొర్రెల మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

మిర్యాలగూడ వార్త

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని మాటూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు ఈనెల 3న( గురువారం) ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ అ దావత్ బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకుఒక ప్రకటన విడుదల చేస్తూ మాటూరు సమీపంలోని 400 కె.వి ట్రాన్స్మిషన్ లైన్ వర్క్ జరుగుతున్నందున 220/132/33 కేవీ మిర్యాలగూడ విద్యుత్ ఉపకేంద్రం నుండి వచ్చే 33 కెవి మాటూర్ ఫీడర్, మాటూరు విద్యుత్ ఉపకేంద్రం నుండి వచ్చే లెవన్ కేవీ మాటూర్ ఫీడర్, హర్యాతండా పీడ ర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలోని గ్రామాల గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బంది,అధికారులకు సహకరించాలన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు ప్రత్యేక ట్యూటర్

మిర్యాలగూడ. జూలై 2 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హోమ్ వర్క్ చేయించేలా ప్రత్యేక ట్యూటర్ ని నియమించారు. పాఠశాలలో 1 నుంచి 7 తరగతులు చదువుతున్న 75 మంది విద్యార్థులచేత ప్రతీ రోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు హోమ్ వర్క్ చేయుటకు ట్యూటర్ సహాయ పడనున్నట్లు శాలరీ దాత కాకునూరి విజయకుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ బడిలో చదువుతున్న విద్యార్థులను విద్యలో ప్రోత్సహిస్తున్న దాత కి విజయకుమార్ తో పాటు ట్యూషన్ క్లాసు నిర్వహించుటకు పంచాయతీ కార్యాలయం గదిని అనుమతించిన కార్యదర్శి రమణలకు విద్యార్థుల తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల కార్మికుల్ని పనిలో పెట్టుకుంటే చర్యలు

మిర్యాలగూడ. జూలై 2 (ప్రభాతవార్త

బాల కార్మికుల్ని పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ ముస్కాన్ టీం ఇన్చార్జి బనావత్ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం ధనావత్ బాబు అనే వ్యక్తి కొత్తపేట తండాలో బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని పిల్లర్ గుంతలు తీపిస్తుండగా పట్టు కున్నట్లు పేర్కొన్నారు. బాల కార్మికుడిని పని నుండి విముక్తి కలిగించడం తో పాటు పనిలో పెట్టుకున్న ధనావత్ బాబుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్య చర్య తీసుకోబడును అని హెచ్చరించారు

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

తుంగతుర్తి. జూలై 2. (ప్రభాత వార్త:

రావులపల్లి గ్రామానికి చెందిన బండగోర్ల కృష్ణయ్యకు చెందిన గేదె విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది.పంట పొలాల్లో మేత మేస్తుండడంతో ప్రమాదవశాస్తు ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైర్ ను తగలడంతో అక్కడికక్కడే మరణించింది. గేదె విలువ సుమారు రూ. 50,000 వరకు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ప్రముఖ మెజీషియన్ బి.వి.పట్టాభిరామ్ మృతి పట్ల సంతాపం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త



ఉభయ తెలుగు రాష్ట్రాలలో మెజీషియన్‌గా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, రచయితగా పేరు పొందిన బి.వి.పట్టాభిరామ్ మృతి పట్ల హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన స్పందన సామాజిక అధ్యయన వేదిక నాయకులు బుధవారం తమ సంతాపం తెలిపి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా స్పందన సామాజిక అధ్యయన వేదిక నాయకులు అర్వపల్లి రంగారావు,పి.వి.దుర్గాప్రసాద్,వరాల్‌కుమార్,తాటి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్పందన సామాజిక అధ్యయన వేదిక హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధి కోసం నిర్వహించిన పలు కార్యక్రమాలలో భాగంగా హుజూర్‌నగర్‌కు వచ్చి ఎంతో సహకరించారని తెలిపారు. విద్యార్థులకు విద్య, పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం విషయంలో ఎన్నో పుస్తకాలను, అవగాహన కార్యక్రమాలను ఆయన నిర్వహించారనికొనియాడారు. హుజూర్‌నగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమంతోపాటు పట్టణ అభివృద్ధిలో భాగంగా లింగగిరి గ్రామం వైపు వెళ్లే రహదారిని మోడల్ రోడ్డుగా మార్చేక్రమంలో భాగంగా నిర్వహించిన నిధుల సమీకరణ కార్యక్రమంలో పాల్గొని పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## తొలి ఏకాదశి కరపత్రం ఆవిష్కరణ



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్న విశ్వ బ్రాహ్మణ నిత్య అన్నదానసత్రంలో ఈనెల 6న నిర్వహించే తొలి ఏకాదశి ఉత్సవాల కరపత్రాన్ని పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్ల చావిడి వద్ద జరిగిన సమా వేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికిపాటి జగన్నాధాచారిలు మాట్లాడుతూ తొలి ఏకా దశి సందర్భంగా మట్టపల్లి సత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామ ని తెలిపారు. ఉత్సవాలకు 400 మంది నుంచి 500 మంది వరకు వస్తారని అందరికీ అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కొండా త్రయంబకాచారి,ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, నాసరయ్యాచారి, ములుగు విష్ణుమూర్తి,నవీన్, వెంకటాచారి, వంశీకృష్ణ, ముత్తయ్యాచారి,శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి



నేరేడుచర్ల జూలై 2 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసినతెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య4న నిర్వహించే 79వ వర్ధంతి కార్యక్రమాలను జయప్ర దం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం ఆయన నేరేడుచర్ల లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కొమరయ్య చేసిన ఆత్మ బలిదానంతో తెలంగాణ పోరాటానికి శ్రీకారం చుట్టినిజాం నవాబును తరిమికొట్టిన చైతన్యాన్ని మరొకసారి నేటితరం మననం చేసుకొని దేశ భవిష్యత్తు కోసం ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, కీత సైదులు పరికే భరత్ తదితరులుపాల్గొన్నారు

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన గడ్డం వెంకాయమ్మ, రాతికింది సావిత్రమ్మలకు మంజూరైన సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.66 వేల చెక్కులను ఇరువురికి బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, 14వ వార్డు ఇంఛార్జ్ కోలపూడి యోహాన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు వైద్య ఖర్చులకు, ఇతర అవసరాలకు సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందనిఅన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ ప్రాంతంలో పేదలకు సత్వరంగా సిఎం సహాయనిధి చెక్కులు వెంటనే అందుతున్నాయ ని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాతికింది వెంకన్న,సురభి రంగా తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా మారిన రహదారి

### .. రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపిన 5వ వార్డు ప్రజలు



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు నాగమయ్య దేవాలయం సమీపంలో ప్రధాన రహదారి బురదమయంగా మారి పాదచారులు, వాహనాలు నడిచే విధంగా లేకుండా పోయిందని నిరసిస్తూ స్థానిక వార్డుకు చెందిన పలువురు బురదమయమైన రహదారిలో బుధవారం నాట్లు వేసి నిరసన తె లిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు ప్రజలు మాట్లాడుతూ రహదారి దుస్థితి విషయంలో పలుమార్లు గత కౌన్సిలర్‌తోపాటు మున్సిపాల్టీ అధికారులకు తెలిపినా రహదారిని సిసి లేదా బిటి రోడ్డుగా మార్చాలని కోరినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. స్కూల్‌కు వెళ్లే చిన్నారులునడిచి, సైకిల్‌పై వెళ తూ జారిపడుతున్నారని, వృద్ధులు, వికలాంగులు ఈ రహదారిలో నడిచేందుకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ము న్సిపాల్టీ, లేదా స్థానిక ఎంపి, మంత్రి నిధులతో సిసి రోడ్డు లేదా బిటి రోడ్డు వేసి కాలనీవాసుల రోడ్డు సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కా ర్యక్రమంలో కాలనీవాసులు చిలకరాజు లింగయ్య, శ్రీనివాసాచారి, ఎరగాని శ్రీనివాస్‌గౌడ్,గంధం శ్రీనివాస్,అస్రఫ్‌అలీ,మీసాల సైదులు, ఆత్కూరి రంగారావు, శ్రీనివాసరెడ్డి,రామారావు,ముస్కుల పాపిరెడ్డి, ఉపేందర్, సర్దార్,ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

## 100 రోజులప్రణాళికలో మహోత్సవం


నేరేడుచర్ల జూలై 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 31వ రోజు బుధవారం ఎనిమిదో వార్డులో వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు, పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీశారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు.వీధి వ్యాపారులకు సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, 6వ వార్డు యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించి పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు




## ఘనంగా హోమములు, అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు జూలై 2 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసి యున్న శ్రీవిష్ణేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న విజ య గణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా ల క్ష్మి గ ణ ప తి హోమములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళహారతులు, వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమములు, పారాయణములు, పాలాభిషేకములు, అర్చనలు, మంగళ హార తులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధా కృష్ణమూరి శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





మేళ్లచెరువు జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిడివో ఖాజ అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లా డుతూ గ్రామంలో గల చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ కేంద్రాలలో పథకాలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని, గర్భం ధరించగానే గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ కే oద్రాలలో తమ పేరు నమోదు చేయించుకోవాలని, గర్భిణీలు, బాలింతలు ఉచిత పోషకాహారములను, ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. చిన్నారుల, గర్భిణీల, బాలింతల నమోదు వివరాల రికార్డులను, పోషకాహారములను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి షేక్ రషీద్,అం గన్‌వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలు, చిన్నారులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.



## సైదాపురంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మంత్రి అడ్లూరి



*యాదగిరిగుట్ట, జూలై 2 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం మొదటి ఇల్లును బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో ప్రారంభించారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన సొంత గ్రామమైన సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును మంత్రి ప్రారంభించడం చాలా సంతోషమని, ర్నాష్ట్రమొత్తం ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభిస్తామని తెలిపారు. తొలిసారి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి వారిని దర్శించుకొని మంత్రి పదవి రాగానే మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు యజమాని బాల మల్లేష్ కుటుంబానికి పట్టు వస్త్రాలతో పాటు గొర్రె పొట్టేలును బీర్ల ఐలయ్య అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రతి పేదవాడికి అందజేయాలని ఈ పథకాన్ని ప్రారంభించారని పేదవాడి సొంతింటి కలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నెరవేర్చుతామని మంత్రి తెలిపారు. అనంతరం సైదాపురం గ్రామంలోని వీరభద్ర స్వామి వారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

### నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు చెబుతూ సంబరాలు



*రాజాపేట జూలై 2 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టి రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు సాధన బోయిన శెంకర్ ఆద్యక్షతన నూతనంగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు మేకల రమేష్ పాల్గొని మాట్లాడుతు పార్టీని నమ్ముకుని కష్టపడి చేసినందుకు తగిన గుర్తింపు లభించిందని, అంతేగాని పక్క పార్టీ వాడు చెబితే పార్టీ అధ్యక్షుడు పెట్టుకునే స్థాయిలో భారతీయ జనతా పార్టీ లేదని, పక్క పార్టీల లాగా ఓ టుకి నోట్ దొంగలకు కాని, డబ్బులకు అధ్యక్ష పదవి అమ్ము కునే సంస్కారం భారతీయ జనతా పార్టీలో లేదని ఎవరైనా రాష్ట్ర అధ్యక్షులు గురించి తప్పుగా మాట్లాడితే వారిని వదిలి పెట్టమని హెచ్చరి0చారు, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అన్ని గ్రామాల్లో వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపిటిసిలు జడ్పిటిసి గెలిచి వారికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మెండు భగవాన్ రెడ్డి,సీనియర్ నాయకులు కుమ్మరి లక్ష్మన్, దాచేపల్లి శ్రీనివాస్, పట్టణ ప్రభారి బూర్గు శేకర్ రెడ్డి,కోయ ఉపేందర్,బొంగోని నర్సయ్య, భూక్య శ్రీను నాయక్,బూత్ అధ్యక్షులు బింగి సురేష్, చిగుళ్ల బీరయ్య సంగెం మధు యూవమోర్చ మార్క శివ, సంగెం వేణు, చింతం వేణు, పోచంగల్ల అశోక్,పూస రాజు, పొన్న సంపత్, పొన్న సంతోష్,దుర్గ ప్రసాద్, భూక్య గణేష్ నాయక్,బూర్గు వెంకటేష్,రాహుల్ సింగ్, ముత్యం రాజు, బోనాల కర్ణాకర్, ఖాజ పాల్గొన్నారు.

### ఎంపీ రఘునందన్ ను పరామర్శించిన అశోక్ గౌడ్

*రాజాపేట జూలై 2 ప్రభాతవా ర్త*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ బుధవారం హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీ రఘునందన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదికను గౌరవంగా కలిశారు

### సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి



*ఆలేరు జులై 2 ప్రభాతవార్త*

య్యాదగిరిగుట్టలో ఈనెల ఐదవ తేదీన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బిఆర్ఎస్ నియోజకవర్గం సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం ఐదు గంటలకు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు యాదగిరిగుట్టపై గిరి ప్రదక్షి ణలో పాల్గొనాలని, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు హాజరవుతున్నందున ఆలేరు మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ విభాగాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్, మాజీ సర్పంచ్ కోటగిరి పాండారి, మాజీ వైస్ ఎంపీపీ కోరుకోప్పుల కిష్టయ్య, సముద్రాల కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్



*యాదగిరిగుట్ట, జూలై 2 ప్రభాతవార్త*

య్యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహ స్వామి వారిని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి,తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు బుధవారం దర్శించుకున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహ స్వామి వారిని తొలిసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో ఆయన దర్శించుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చక స్వాములు సాంప్రదాయంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయంలోని ముఖమండపంలోని ధ్వజస్తంభ దర్శనం అనంతరం అంతరాళంలో స్వామివారి ముందు కూర్చుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు అర్చకులు అష్టోత్తర పూజలు చేపట్టారు.



అనంతరం ముఖమండపం లోని స్వర్ణ పుష్పార్చన మూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన చేశారు. ఆలేముఖ మంటపంలో ప్రధాన అర్చకులు, అర్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా, స్వామివారి ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు. స్వామి వారి చిత్ర పటం,లడ్డు ప్రసాదాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ ఈఓ వెంకట్రావు అందజేశారు.,వెంట జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశం

*తుర్కపల్లి, జూలై 2 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ముగ్గులు పోసుకొని ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని ఒకవేళ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే ఉండాలని, 12 ఎం ఎం స్టీల్ రాడ్డులతో మాత్రమే పిల్లర్ నిర్మించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కోసం ఇబ్బందులు పడవద్దని మండలంలో కాకుండా పక్క మండలం లో ఉన్న వాగులోనుండి ఇసుక రవాణాకు అనుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి సిమెంటుకలను వాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి ఒగ్గు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు

### ఆర్.టి.ఐ కమీషనర్ ను సన్మానించిన గ్రామీణ వైద్యులు

*తుర్కపల్లి, జూలై 2 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు

### గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అభివృద్ధి కృషి చేస్తా.



*ఆలేరు జులై 2 ప్రభాతవార్త*

గొర్రె కాపరుల సంక్షేమ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని గొర్ల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జల్లి నరసింహులు అన్నారు. జెల్లీ నర్సింహులు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా బుధవారం పట్టణం లో ఆలేరు కురుమ సంఘం భవనం లో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేశు, నంద గంగేష్, జూకంటి ఉప్పలయ్య, ఉపేందర్, పేరబోయిన కృష్ణ , కొన్నెమల్లేష్ , కావాటి బక్కయ్య , ఎగ్గిడి లక్ష్మణ్ ,ఎమ్మే భాస్కర్ , అబ్బులు ,బండి బీరప్ప, బుడిగే సిద్దులు , జూకంటి సిద్ధులు, జల్లి నాగరాజు, జూకంటి సిద్ధులు, ఎమ్మ కళ్యాణ్, ఎగిరి లక్ష్మణ్ ఎంప భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో కొనసాగుతున్న వారాహి నవ రాత్రి పూజలు

సూర్యాపేట టౌన్, జూలై 02, ప్రభాతవార్త:

ఆషాడమాసంలో విశేషమైన శ్రీవారాహి నవరాత్రి ఉత్సవములు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయం ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 7 వ రోజు మత్స్య వారాహి దేవి గా అమ్మవారు పూజలు అందుకున్నది.ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో విశేషంగా ప్రత్యేకము గా పసుపు కొమ్ములతో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య వారాహి దేవి అమ్మవారి విశిష్టత భక్తులకు తెలియజేశారు. భక్తులు అమ్మవారికి కీర్తిస్తూ పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అద్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ , కమిటీ సభ్యులు బజ్జూరి శ్రీనివాసు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు బ్రాహ్మ0డ్లపల్లి పల్లి శివ పార్వతి, గజ్జి నీలిమ,సారగుండ్ల



సరిత,మనసాని అరుణ,పోలా విజేత, తెడ్ల ఉమామహేశ్వరి, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి మ్మ,బాణాల ధనలక్ష్మి మ్మ, గరినే స్వాతి, ఊటుకూరి కవిత, గరినే పార్వతి, తెడ్ల పల్లవి,సంతోష్ కుమార్,అంజన్ సాయి, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి




సూర్యాపేట టౌన్, జులై 02, ప్రభాతవార్త

:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఈరోజుపి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న డిగ్రీ కాలేజీలు బంద్ నిర్వహించి, విద్యార్థులతో ప్రదర్శనగా కొత్త బస్టాండ్ జగ్జీవన్ రావ్ బొమ్మ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నన్ను కోసిన రూపాయ లేదంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు చెల్లిస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్లకు , ఫీజు రియంబర్స్మెంట్లకు ఎందుకు బడ్జెట్ లేదని ప్రశ్నించారు. మంత్రులకు,ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు ప్రతినెలా లక్షల్లో జీతాలు ఇస్తుండ్రు ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి 200 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లు చెల్లిస్తున్నారు కానీ ఈ పథకం ద్వారా చదువుకునే పేద విద్యార్థులకు ఎందుకు సహాయంగా తోడ్పడడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని,విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు, సంధ్య, మానస, స్వాతి, మహేశ్వరి, లావణ్య, నందిని, ప్రసన్న, యశ్వంత్, మహేష్,నవీన్, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ వైద్య కళాశాల కాంట్రాక్ కార్మికుల వేతనాలు పెంచాలి

సూర్యాపేట టౌన్, జూలై 02, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం లో మెడికల్ కళాశాల లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సి ంగ్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం నాడు ప్రభుత్వ వైద్య కళాశాల కాంట్రాక్ ఔట్ సోర్సి ంగ్ కార్మికుల సమావేశం లో నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జులై 9న దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల లేబర్ కోడులకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెలో అన్నీ రంగాల్లో పని చేసే కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని ఆయన పిలుపు ఇచ్చారు ప్రతీ కార్మికులకు డ్రెస్ కోడ్ ఇవ్వాలని,ప్రతీ నెల నెల వేతనాలు ఇవ్వాలని, ఈ ఎస్ ఐ సౌకర్యం



కల్పించాలని,అధికారుల వేధింపులు ఆపాలని,పారిశుధ్య కార్మికులకు చేతులకి బ్లౌజులు, పరికరాలు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీను, నాగభూషణం, ప్రసాద్, రవి, రజియా, మణి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# వెల్మజాల జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన తనిఖీ

గుండాల, జూలై 2 ప్రభాతవార్త:

మండలంలోని వెల్మజాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకం అమలును బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కొమ్మ గళ్ల దయాకర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనం నాణ్యత, వేడి, పోషక విలువలపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులకు సరిపడే మౌలిక వసతులు, కూర్చునే స్థలం, మంచినీటి సౌకర్యం వంటి అంశాలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం మెరుగ్గా ఉంది. అయినప్పటికీ మరిన్ని అభివృద్ధి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పథకాలు నిజంగా గమ్యానికి చేరేలా వాటి అమలుపై పర్యవేక్షణ ఉండాలి" అని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోల పరశురాములు, బుచ్చిరాములు, సంపత్ రెడ్డి,



నాగార్జున, మధు కుమార్, మధు, నరేష్, రాజు తదితరులు పాల్గొని వారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి విద్యార్థుల సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.

# యువత మత్తుకు బానిస కాకూడదు పోలీసుల ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్ అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులు మారకద్రవ్యాలు వాడకుండా వారితో ప్రతిజ్ఞ చేం ఐం చారు.







# వర్షాకాలం అప్రమత్తంగా ఉండాలి.

సూర్యాపేట జూన్ 02 ప్రభాతవార్త:

వర్షాకాలం సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా గమ్యం చేరుకోవాలని అన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు విద్యుత్ తీగలు, స్థంబాల నుండి దూరంగా ఉండాలి అన్నారు. నేటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కాలువలు నదులలోకి చాపలు పట్టడానికి వెళ్ళకూడదు. విద్యార్థులను రవాణా చేసే వాహనాలను డ్రైవర్స్ జాగ్రత్తగా నడపాలి అని సూచించారు. రోడ్లపై అదికవేగంతో వాహనాలు నడపవద్దు అని కోరారు. అత్యవసర సమయంలో పోలీసు సేవలు పొందడానికి డయల్ 100 కు లేదా సూర్యాపేట జిల్లా పోలీస్ పోలీస్ కంట్రోల్ 8712686026 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అన్నారు.పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలి, వర్షాల సమయంలో పరిస్తితులను అంచనా వేస్తూ అవగాహన కల్పించాలి, 24 గంటలకు అందుబాటులో ఉండాలి అని ఆదేశించారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ సిబ్బంది

తిరుమలగిరి జూలై 2 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీలో వందరోజుల ప్రణాళికలో భాగంగా 10 వ వార్డ్ లో మున్సిపల్ సిబ్బంది మొక్కలు నాటారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ మాట్లాడు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు ఆ మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షి ంచాలని ఆయన కోరారు వార్డులో నాటిన మొక్కలు ఎండిపోయినట్లయితే ఆ వార్డు ఇన్చార్జిలే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ రాజు, వార్డు అధికారులు, పర్యావరణ ఇంజనీర్ అఖిల, బిల్ కలెక్టర్లు,ఆర్.పి లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్రటేరియట్ జయప్రదం చేయాలి

మిర్యాలగూడ. జులై 2 ప్రభాతవార్త



జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జే ఏ సీ జులై 4న నిర్వహించతల పెట్టిన ఛలో సెక్రటేరియట్ జయప్రదం చేయాలనిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ జే ఏ సీ సెక్రటరియేట్ ముట్టడికి డీవై ఎఫ్ ఐ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4వ తేదిన జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. ముట్టడికి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పతాని శ్రీను, నాగేంద్ర ప్రసాద్, వదుద్,బిక్షం వినోద్, బాబు, ఆశీర్వాదం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఉత్సవాలను నిర్వహించుకునేందుకు ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త సంఘటితంగా పనిచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామిలు అన్నారు. పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్‌ను ఏర్పాటు చేసుకుని గత 30 సం.రాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతర ఉద్యమాలను నిర్వహించుకున్నామని, రిజర్వేషన్లకు చట్ట బద్ధత లభించిన తర్వాత తొలి సారిగా ఈ వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించుకుని పండుగ వాతావరణంలో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ




వేడుకలను, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను వేడుకలుగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్ బోయ వెంకట్, బోయ సంపత్, బోయ అరవింద్, తూర్పింటి వంశీ, బోయ వంశీ, అఖిల్, ప్రకాష్, బోయ సృజన్, ఆకాష్, బర్కం అభిలాష్, బర్రె సంపత్ తదితరులున్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ ప్రజా ఆదరణ

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త



విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ ప్రజా ఆదరణ ఉంటుందని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ యాదవరెడ్డి దంపతులను బుధవారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో సుధీర్గ సర్వీసులో యాదవరెడ్డి నిబంధత కలిగిన అధికారిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్‌హెచ్ఓ మన్మదకుమార్, రూరల్ సిఐ రాములు, ఎస్ఐలు యాదగిరి, నర్సి రెడ్డి, రామన్నపేట ఎస్ఐ మల్లయ్య, నారాయణపురం ఎస్ఐ జగన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 2




నిరుపేదలకు ఒక్క పూల అన్నం అందించాలనే సంకల్పంతో నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన అన్నదాన కార్యక్రమం అద్భుతమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్తయ్య అన్నారు. బుధదవారం ఆయన పుట్టినరోజు సందర్భంగామనం స్వచ్ఛంధ సంస్థ లో 307వ రోజున నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సంస్థ లో మెదటిసారి అన్నదానం చేయించడం చాలా సంతోషంగా అనిపిస్తుందని, భగవంతుడి రూపం ఆశీస్సులు ఏమైనా ఉన్నాయి అంటే అవి ఎదుటి వారి ఆకలీ తీర్చటం లోనే ఉన్నది అని వేముల సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చులు, బాణాల భాస్కర్ రెడ్డి, కాంగ్రేస్ సీనియర్ నాయకులు వేముల నర్సింహా, ప్రజ్ఞపురం సత్యనారాయణ, బై సమ్మద్ భాయ్, ఆమనమంటి వెంకన్న, పుల్లంల మహేష్, జిల్లా చిన్న, గుంటూరి ఈశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల జోలికి వస్తే సహించేదిలేదు

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



చండూరు,2జులై,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల జోలికి వస్తే సహించేదిలేదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న భవనాన్ని కూల్చివేయడంపై చౌరస్తాలో నిరసన తెలియజేస్తూ రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపిపి తోకల వెంకన్నకు చెందిన భవనాన్ని కూల్చివేయడం ముమ్మాటికీ రాజకీయ కక్ష అని అన్నారు. అధికారపార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి మంత్రులు కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీకి 50 కోట్ల నిధులు మంజూరుచేయడం జరిగిందని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఎన్నికై 18 నెలలు కావస్తున్నప్పటికీ మునుగోడు నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు తేలేదని అన్నారు. మున్సిపాలిటీ రోడ్డువెడల్పులో భాగంగా డిపిఆర్‌లేకుండా ఒక దగ్గర 90ఫీట్లు, మరోదగ్గర 80ఫీట్లు రోడ్డు విస్తరణ పనులు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశామని, ఇలాంటి కక్షపూరిత రాజకీయాలకు భయపడేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసిలు పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, టిఆర్ఎస్ కార్మికవిభాగం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి, మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మున్సిపల్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, బొడ్డు సతీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న, కురుపాటి సుదర్శన్, తేలుకుంట్ల చంద్రశేఖర్, జానయ్య, పున్న సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రబాతవార్త జులై 2

బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన గౌరవ నారపరాజు రాంచందర్ రావును బుధవారం జిల్లా భాజపా నాయకులు పజ్జూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీ రఘునందన్‌ను పరామర్శించిన హోమియోపతి వైద్యుడు

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త



సికింద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావును బుధవారం తెంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ అద్యక్షులు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా॥చినుకని శివప్రసాద్ పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కోలుకోవాలని కోరుకుంటూ హోమియోపతి మందులను అందజేశారు. ఆయన వెంట తోకల శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నాం

## ఎల్ఓసి చెక్కు అందజేత

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డుకు చెందిన బాల్యం చంద్రయ్యకు అత్యవసర వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సమాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.75 వేల ఎల్ఓసి చెక్కును బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, సీనియర్ నాయకులు గుండు మల్లయ్యగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, 11వ వార్డు అధ్యక్షులు గోశిక వినయ్, గుర్రం పాండురంగం తదితరులున్నారు.

## ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్–విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలిసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ఆవరణలో చేపట్టారు. గడిచిన 105 రోజుల హుండీ లెక్కింపులో రూ.10,94,990ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అదికారి సల్వాది మోహన్‌బాబు తెలిపారు. హుండీ లెక్కింపులో సహాయ దేవాదాయ కమీషనర్ కె.భాస్కర్, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ధర్మకర్తలు బుర్ర స్వామిగౌడ్, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి, గుండ్ల అశోక్, చింతపల్లి జంగయ్య, ఎల్లంకి రమేష్‌చారి, ఎద్దుల పరమేష్ యాదవ్, చేపూరి మహేష్, పబ్బు కిరణ్‌గౌడ్, సంగం యాదమ్మ, మల్లేశం, అర్చకులు శివప్రసాద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి తదితరులున్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

## జిల్లా ఇంచార్జ్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 2

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించి ప్రజల అభ్యున్నతికి సహకరించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, నల్గొండ జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌ను కోరారు.బుధవారం నల్లగొండలో జరుగనున్న జిల్లా రివ్యూ సమావేశానికి ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో వెళుతున్న అడ్లూరి లక్ష్మణ్ మొట్టమొదటి సారిగా నకిరేకల్ నియోజకవర్గకి విచ్చేసిన సందర్భంగా వేముల వీరేశం ఆధ్వర్యంలో స్థానిక వివేరా హక్షటల్ వద్ద నియోజకవర్గ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డైయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,బండ సాగర్ రెడ్డి,మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,వడ్డె భూపాల్ రెడ్డి,నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, వారాల రమేష్, సట్టు సత్తయ్య,



ఎస్.కె.సమ్మద్,సర్వర్,వేముల సత్తయ్య, ప్రజ్ఞాపురం సత ్యనారాయణ,దోసపాటి కోటయ్య, మాజీ చెరువుగట్టు దేవస్థానం డైరెక్టర్ గడ్డం పశుపతి,ఉగ్గాపెల్లి ఆంజనేయులు,గద్దగూటి యాదగిరి, గట్టిగుల్ల వెంకన్న, మెడబోయిన ఐలయ్య, కొత్తపేట స్వామి,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల బాధ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐ(ఎం)డిమాండ్

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జులై 2

సంగారెడ్డి జిల్లా పాశ మైలారం కెమికల్స్ పరిశ్రమలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం ప్రమాద స్థలానికి వచ్చినప్పటికీ మృతి చెందిన కుటుంబాలకు ఏమిస్తారు అని తేల్చి చెప్పలేదని అన్నారు. ప్రతి కంపెనీలో మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం చెకప్ చేయవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవటం వలన కార్మికులు మృతి చెందారని, మృతి చెందిన కుటుంబాలను సరైన నష్టపరిహారం అందించి పారిశ్రామిక యాజమాన్యంపై హత్యానేరం కేసు పెట్టాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ రాజ్యాంగంలో సెక్యులరిజం,సోషలిజం అనే పదాలను తొలగించాలని చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో భాగంగా మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొనాలని విద్యాశాఖ మండల అధికారి నరసింహకు సమ్మె నోటీస్



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, చింత సంగీత, బొబ్బలి అరుణ,కల్లూరి లక్ష్మమ్మ, కొప్పు అండాలు,నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## సకల శుభప్రదం గరుడ ప్రసాదం

### అన్ని దోషాలను తొలగించే స్వామి కృప

నార్కట్‌పల్లి ప్రబాతవార్త జులై 2

మండలంలోని శాపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువైఉన్న శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఎన్నో అద్భుతాలకు నెలవుగా భక్తుల కొంగుబంగారంగా అందరికీ తమ కృపను ప్రసరింపచేస్తున్నారు.ఆలయ ప్రధానార్చకులు వంశపారంపర్య అర్చకులు కారంపూడి నర్సింహ్మాచార్యులు ఈ సందర్భంగా ఆలయ విశేషాన్ని తెలుపుతూ అత్యంత మహిమాన్వితమైన శ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి సింహాసనములో ఎంతో అరుదుగా కనిపించేగరుత్మంతుడు స్థిరనివాసుడై ఉన్నందున ఇట్టి స్వామివారి గరుడ ప్రసారము స్వీకరించినందున భక్తులకు సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి, వివాహం కాని వారికి వివాహ ప్రాప్తి ,నాగదోషములు తొలగి భక్తులు కోరుకున్న ఫలితములు కలుగును కావున ప్రతి శుక్రవారం అభిషేకానంతరము స్వామివారి సన్నిధిలో అందించే గరుడ ప్రసాదమును సంతానము లేని వారు కానీ, వివాహం కాని వారు గానీ,స్వీకరించినచో సత్ఫలితములు పొందగలరు, ఇట్టి ప్రసాదము భక్తులకు ఉచితముగా పంపిణీ చేయబడునని తెలిపారు.ఈ ప్రసాదంతో ఒక వారం గాని, మూడు వారములు గాని, ఐదు వారములు గాని పొందినచో ఫలితము లభించగలదు కావున విశ్వాసముతో వచ్చి స్వామివారి అనుగ్రహం పొంది ప్రసాదం స్వీకరించగలరని ఆయన అన్నారు.



## రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ అడిగితే అక్రమ అరెస్టులా

### పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పి డి ఎస్ యు ఖమ్మంలో మానవహారం

ఖమ్మం విద్యా విభాగం జూలై 2, ప్రభాత వార్త:

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఇచ్చిన 72 గంటల కాలేజీల బంద్ మొదటిరోజు జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. విద్యార్థులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థి సంఘం నాయకులను అదుపులోకి తీసుకున్నారు.



## ప్రభుత్వ విప్‌కు ఘనస్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 2

తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా సమీక్షా సమావేశానికి వెళ్తూండగా మార్గ మధ్యలో నార్కట్‌పల్లి పట్టణంలోని వివేరా హోటల్ వద్ద స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.స్వల్ప విరామం కోసం ఆగిన ఆయనను నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మాజి సర్పంచ్ జిల్లా నాయకులు నేతగానికి కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, వారాల రమేష్, గడుసు శశిధర్ రెడ్డి,పాశం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

## ఎంజియు డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 2



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ పరిధిలో నిర్వహించిన డిగ్రీ రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షల ఫలితాలను ఎంజియు ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి మరియు సిఓఈ ఉపేందర్ రెడ్డిలతో కలిసి తన కార్యాలయంలో విడుదల చేశారు.మొదటి సెమిస్టర్ లో 21.76 రెండవ సెమిస్టర్ 23.56 మూడో సెమిస్టర్ లో 31.08 నాలుగో సెమిస్టర్ లో 36.05 ఐదవ సెమిస్టర్ లో 37.03 ఆరవ సెమిస్టర్ లో 46.07 ఉత్తీర్ణత సాధించినట్లు సి ఓ ఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఫలితాల పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కోఆర్డినేటర్లు డా॥లక్ష్మీప్రభ, డా॥ప్రవళిక,కోఆర్డినేటర్ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం నిల్వలపై ఆరా తీస్తున్న ఎఫ్ సి ఐ బృందాలు

భువనగిరి ,జులై 2 ప్రభాతవార్త

:2024 25 ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి కొనుగోలు చేసి సీఎంఆర్ ఇవ్వని మిల్లుల వద్ద ధ్యాన్య నిల్వలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న కోణంలో క్షేత్రస్థాయిలో ఎఫ్ సి ఐ బృందాలు పర్యటించి ఆరా తీస్తున్నారు .వాస్తవంగా 2024 25 ఖరీఫ్ సీజన్ లో దిగుమతి చేసుకున్న ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ మే 15 లోపు పూర్తి చేయాల్సి ఉంది .కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటివరకు 68 శాతం సీఎంఆర్ మాత్రమే ప్రభుత్వాన్ని చేరడంతో మిగిలిన 32 శాతం సిఎంఆర్ బియ్యం ఎగుమతి చేయడానికి గడువు ఇవ్వాలంటూ సంబంధిత మిల్లుల యజమానులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయడంతో ఎఫ్ సి ఐ అధికారులు యాదాద్రి జిల్లాలో ప్రస్తుతం రైస్ మిల్లుల వద్ద పెండింగ్ సీఎం ఆర్ కు సంబంధించిన ధాన్యం నిల్వలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే కోణంలో పరిశీలన చేయడానికి మంగళవారం ఆత్మకూరు, వలిగొండ, బీబీనగర్ మండలాల పరిధిలోని రైస్ మిల్లుల్లోని దాన్యం నిల్వలను పరిశీలించారు. మరో వారం రోజులపాటు ఈ ఎఫ్ సి ఐ బృందాలు జిల్లాలో పర్యటించి మిల్లుల వద్ద నిల్వ ఉన్న ధాన్యం వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తానే పెండింగ్ సి ఎం ఆర్ ఇవ్వడానికి గడువు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 2024 25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 47,576 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సీఎంఆర్ రూపకంగా బియ్యం ప్రభుత్వానికి అందాల్సి ఉంది

## గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుళ్లూరు భారతమ్మ మృతి

నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త

:గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుళ్లూరు భారతమ్మ (73) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఏఎంసి మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ , నాగేశ్వరావు, వెంకటేశ్వరరావు, వేగినాటి లక్షీ ్మనరసయ్య తదితరులు మృతురాలు భారతమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తి చేసినం దుకు లబ్ధిదారులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. వర్షాలు పడుతున్నందున ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇండ్లకు అవసరమైన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.ఎంత తొందరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి



సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం రామన్నపేట మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన కళ్ళెం. బిచ్చమ్మ కు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం లో భాగంగా ఈ రోజు ఆమె ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి రూ.10,000/ ఆర్థిక సహాయం అందజేశారు.జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ లాల్ బహదూర్, ఎం.పి.డి.ఓ యాకుబ్ నాయక్ , సంబంధిత అధికారులు ఉన్నారు.

# భూ భారతి సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తు సమస్యను పరిష్కరించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

.వలిగొండ జూలై 2 ప్రభాతవార్త



: భూభారతి సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తు సమస్యను పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు రెవిన్యూ సిబ్బందికి సూచించారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూభారతిలో రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి మాట్లాడుతూ రైతులు చేసుకున్న ప్రతి దరఖాస్తులు భూభారతి పోర్టల్ లో అప్లోడ్ చేసి దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని, భూ సమస్యలను తప్పులు లేకుండా పరిష్కారం చేయాలని, పాత భూ రికార్డుల ఆధారంగానే రికార్డుల సవరణ చేయాలన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా రెవిన్యూ సిబ్బంది పాల్పడాలని, ఎలాంటి అవకతవకలు జరిగిన సిబ్బందికి వేటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, నయాబ్ తహసిల్దార్ పల్లవి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ జూలై 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలో చెత్తా ఏరుకునే వారు నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (ఎన్ఎమ్ఎస్టిఇ, నమస్తే) ను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చెత్తా ఏరుకునే వారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్యంల్లో స్వచ్ఛంద భాగస్వామ్యులుగా ఉన్న సుమారు 200 మంది నమస్తే పథకంతో లబ్ది పొందాలని కోరారు. మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, నమస్తే నోడల్ ఆఫీసర్ శ్వేత మాట్లాడుతూ నమస్తే కింద చెత్తా ఏరుకునే వారు, నిరుపయోగ కార్డన్లు, స్క్రాప్ కొనుగోలు చేసే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద పావలా వడ్డీకి 5 లక్షల రూపాయలు ఋణ సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు వైద్యానికి చేయూత, 60 ఏళ్ల పూర్తి చేసుకున్న వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుందని, అదే విధంగా పిల్లలకు విద్యా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు. నమస్తే పథకాన్ని సవివరంగా వివరించారు, సద్వినియోగం చేసుకుని జీవితాలు బాగు చేసుకోవాలని నవజీవన్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, పి.లక్ష్మీ ...కాంతమ్మ కోరారు. ఈ సమాజంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సిఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హరినామస్మరణతో మారుమోగిన వీధులు

చింతపల్లి,2జులై,ప్రభాతవార్త:



హరినామస్మరణతో చింతపల్లి మారుమోగింది.భక్తుల నృత్యాల ,కోలాటాలు,డప్పు వాయిద్యాలతో ఆ జగన్నాథుని రథయాత్ర బుధవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది.కూకట్పల్లి ఇస్కాన్టెంపుల్వారి సౌజన్యంతో సాయిసన్నిధి బాబా దేవాలయం ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ్ (శ్రీకృష్ణుడు)రథయాత్ర మండల కేంద్రంలోని రాజరాజేశ్వర దేవాలయం నుండి సాయిసన్నిధి శ్రీకృష్ణ గోకులంవరకు పూరీ జగన్నాథుని (శ్రీకృష్ణుడి ) రథయాత్ర గ్రామ పురవీధులలో హరే కృష్ణ,హరే రామ అనే నినాదాలతో మారుమోగుతూ ఘనంగా కొనసాగింది.గ్రామ పురవీధులలో మంగళవాయి ద్యాల తో,డప్పు చప్పుళ్లతో,కోలాట బృందాల నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.స్వామివారి ఊరేగింపును అందరూ భక్తి శ్రద్ధలతో తిలకించారు.శ్రీకృష్ణుడి రథయాత్ర కార్యక్రమం ముగింపు శ్రీ కృష్ణ గోకులంలో భజన,సంకీర్తలు,ఉత్సవమూర్తులకు నైవేద్యం సమర్పణ, మంగళహారతి అనంతరం భక్తులకు మహాప్రసాదం నిర్వహించారు.

# దారి కాచి గొడ్డలితో వేటు

## కన్న తండ్రిని హతమార్చిన కొడుకు

. మోతె.. జూలై 2 ప్రభాత వార్త.

.కన్న తండ్రిని దారి కాచి మరి గొడ్డలితో దారుణంగా నరికి చంపిన ఘటన మోతె మండలంలోని విభలాపురం గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగయ్య గూడెం గ్రామానికి చెందిన వెంకన్న (60) కు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కొడుకు గంగయ్యతో గత కొంతకాలంగా ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. వీటిని మనసులో పెట్టుకున్న పెద్ద కుమారుడు తండ్రిని అడ్డు తొలగించాలని నిర్ణయించుకున్నాడు. తండ్రి వెంకన్న ఓ పని నిమిత్తం మామిళ్ళగూడెం వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వస్తుండగా పథకం ప్రకారం కాపు గాసిన నిందితుడు విభలాపురం శివారుకు రాగానే ద్విచక్ర వాహనంపై వస్తున్న తండ్రిని వెంబడించి వెంట తెచ్చుకున్న గొడ్డలితో తలపై వేటు వేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావానికి గురైన తండ్రి రహదారిపై కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అంది ంచారు.



హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకన్న మృతి చెందాడు. తండ్రిని చంపిన గంగయ్య పోలీస్ స్టేషన్ లో లొంగి పోయినట్లు పోలీసులు తెలిపారు. కూతురు స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మందుల సామెల్

మద్దిరాల: జూలై 2:ప్రభాతవార్త:

పల్లెల అభివృద్ధి ప్రభుత్వ దేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు బుధవారం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా నిరుపేదలకు ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్లకు రాయితీ నిరుద్యోగులకు ఉద్యోగాలు నియోజకవర్గాన్ని 1400 వందల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిల మల్లు యాదవ్ పచ్చిపాల వెంకన్న అశోక్ రెడ్డివల్ల పు రమేష్ చామకూరి శ్రీనివాస్ కోడి శ్రీశైలం చంద్రశేఖర్ రెడ్డి పొన్నం శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు



